Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..


సంపుటి :1 | సంచిక: 174 | హైదరాబాద్ | మంగళవారం | 5 -03 - 2024 | పేజీలు: 8 | రూ.4/-




## మూడు నెలల్లో 30 వేల ఉద్యోగాలు

■ ఇదీ మా ప్రభుత్వ పనితీరు: రేవంత్






**తెలంగాణ వీణ/హైదరాబాద్:**కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 3 నెలల్లోనే 30వేల ప్రభుత్వ ఉద్యోగాలను కల్పించామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. లెక్చరర్స్, టీచర్స్, డ్రగ్ ఇన్ స్పెక్టర్, మెడికల్ సిబ్బందికి ఉద్యోగ నియామక పత్రాలను ఇవాళ ఎల్బీస్టేడియంలో అందజేశారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. టిఎస్పిఎస్సి ని పూర్తిగా ప్రక్షాళనలు చేశాం. మూడు నెలల్లోనే 30 వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామని.. గత ప్రభుత్వం ఫామ్ హౌస్ మత్తులో ఉండే నిరుద్యోగ సమస్యలను పట్టించుకోలేదన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రశ్నాపత్రాలు ఏ జిరాక్స్ సెంటర్లో భయటపడతాయో తెలియని పరిస్థితి ఉండేది. కనీసం పెంపుడు కుక్కకు ఉన్న విలువ.. పేదోడి ప్రాణానికి లేదా అని ప్రశ్నించారు. కుటుంబ ఉద్యోగుల కోసం ప్రజల ఉద్యోగాలను ఊడగొట్టేందుకు ప్రయత్నం చేసింది. నేను కార్పొరేట్ స్కూల్లో చదువుకోలేదు.. ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నాను. గుంటూరు, గుడివాడలో చదువుకొని వచ్చిన వాళ్ళు నాకు ఇంగ్లీషు రాదని ఎగతాళి చేస్తున్నారు. విద్యార్థుల పై పెట్టే దానిని ఖర్చుగా చూడవద్దని.. పెట్టుబడిగా చూడాలన్నారు.గత ప్రభుత్వ హయాంలో 6000 ప్రభుత్వ పాఠశాలలను గత ప్రభుత్వ మూసివేసింది. ఉద్యోగాలు రాక ఎంతో ఆత్మహత్య చేసుకోవడానికి కారణం ఎవరు అని ప్రశ్నించారు. మీ కళ్ళల్లో ఆనందం చూసేందుకే ఎల్బీ స్టేజియంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు.నిరుద్యోగ యువతకు భరోసా కల్పించాలని.. మూడు నెలల్లో మా పనితీరు చూసి తీర్పు ఇవ్వండి అని కోరారు.

## నేడు కొల్లాపూర్‌కు ఆర్ఎస్ ప్రవీణ్ రాక



**తెలంగాణ వీణ/కోడూరు:** నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గనికి బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మంగళవారం కొల్లాపూర్ నియోజక వర్గనికి వస్తున్నట్లు జిల్లా నాయకులు కరంగి బ్రహ్మయ్య స్వేరో తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పోటీపై పార్టీ నిర్ణయలు చేపట్టి ప్రణాళికలు నాయకులు, కార్యకర్తలతో పంచుకోనున్నట్లు, తెలిపారు. ఈ సందర్భంగా కొల్లాపూర్ నియోజకవర్గం కార్యకర్తలు నాయకులు తరలిరావాలని కోరారు.

## అభివృద్ధిలో రాష్ట్ర సర్కార్‌కు పూర్తి సహకారం అందిస్తాం: పిఎం మోడీ....



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** సోమవారం ఆదిలాబాద్ ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో వర్చువల్ విధానంలో రూ. 56 వేల కోట్ల ప్రాజెక్ట్‌లకు పీఎం ప్రారంభోత్సవాలు , శంకుస్థాపనలు చేసి జాతికి అంకితం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. రాష్ట్రాభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వంకు సీఎం రేవంత్ రెడ్డికి సంపూర్ణంగా సహకరిస్తామన్నారు. తెలంగాణలో గడిచిన పదేళ్లలో వేల కోట్లకు పైగా పనులు ప్రారంభించామన్నారు. ఎన్‌టిపిసి రెండో యూనిట్ ప్రారంభించామని చెప్పారు. దీంతో 800 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తోందని వెల్లడించారు. పేదలు, దళితులు, ఆదివాసీ అభివృద్ధికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. గత పదేండ్లలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని పేర్కొన్నారు. అంతకముందు సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఘర్షణ వైఖరి ఉంటే రాష్ట్రాభివృద్ధికి ఆటంకం కలుగుతుందన్నారు. కేంద్రంతో ఎలాంటి ఘర్షణ వాతావరణానికి వెళ్లబోమని

వివరాలు 2లో

## నాలుగు లోక్‌సభ స్థానాలకు బిఆర్ఎస్ అభ్యర్థులు ఖరారు

- తొలి జాబితా ప్రకటించిన గులాబీ బాస్
- కరీంనగర్ నుంచి బి.వినోద్ కుమార్
- పెద్దపల్లి నుంచి కొప్పుల ఈశ్వర్
- ఖమ్మం నుంచి నామ నాగేశ్వర్ రావు
- మహబూబాబాద్ నుంచి మాలోత్ కవిత
- కాంగ్రెస్ నేతలు వాళ్లల్లో వాళ్లే కొట్టుకుంటున్నారు
- సర్కార్ తీరుపై ప్రజల్లో విసుగు ప్రారంభమైంది
- రాజకీయాల్లో గెలుపోటములు సహజమే
- ఎన్‌టిఆర్‌కు సైతం ఒడిదుడుకులు తప్పలేదు
- రాబోయే కాలం బిఆర్ఎస్‌దే : కెసిఆర్









**తెలంగాణ వీణ/హైదరాబాద్:** లోక్‌సభ ఎన్నికలలో నాలుగు స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థులను బిఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖర్‌రావు ప్రకటించారు. కరీంనగర్ నుంచి బి.వినోద్ కుమార్, పెద్దపల్లి నుంచి కొప్పుల ఈశ్వర్, ఖమ్మం నుంచి నామ నాగేశ్వర్ రావు, మహబూబాబాద్ నుంచి మాలోత్ కవిత పేర్లను బిఆర్ఎస్ అధినేత ఖరారు చేశారు. లోక్‌సభ ఎన్నికల కార్యాచరణలో భాగంగా రెండు రోజులుగా ఆయా పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ముఖ్యనేతలతో కెసిఆర్ సమావేశమయ్యారు. సోమవారం ఖమ్మం, మహబూబాబాద్ నియోజకవర్గాల నేతలతో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ భేటీ అయ్యారు. తెలంగాణ భవన్‌లో జరిగిన ఈ సమావేశంలో సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, సీనియర్ నేత హరీశ్‌రావు, ఎంపీలు కేశవరావు,వద్దిరాజు రవిచంద్ర, నామ నాగేశ్వర రావు, మాలోతు కవిత, మాజీ మంత్రులు, ఎంఎల్‌ఎలు, మాజీ ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలు, ఇతర నాయకులు పాల్గొన్నారు.నియోజకవర్గాల పరిధిలోని ప్రజాప్రతినిధులు, మాజీలు, సీనియర్ నేతలతో కెసిఆర్ సమావేశమై లోక్‌సభ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు.ఈ సందర్భంగా లోక్‌సభ ఎన్నికలకు భారత రాష్ట్ర సమితి మొదటి జాబితాను ప్రకటించారు. ఓటములకు కుంగిపోవాల్సిన అవసరం లేదని, అలా కుంగిపోయి ఉంటే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించేవారమా అని బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఈ సందర్భంగా ప్రశ్నించారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమే అని, దివంగత ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్‌కు సైతం రాజకీయాల్లో ఒడిదుడుకులు తప్పలేదని వ్యాఖ్యానించారు.

### ప్రభుత్వానికి ప్రతిపక్ష రుచి చూపిద్దాం

కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలనపై అవగాహన రావడం లేదని, సర్కార్ తీరుపై ప్రజల్లో విసుగు ప్రారంభమైందని బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ అన్నారు. కాంగ్రెస్ నేతలు వాళ్లలో వాళ్లే కొట్టుకుంటారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో అవినీతి, ఆరోపణలు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. అంశాల కోసం మనం వెతుక్కోవాల్సిన అవసరం లేదని, ప్రభుత్వమే మనకు ఎజెండా ఇస్తుందని చెప్పారు. ప్రభుత్వానికి ప్రతిపక్ష రుచి చూపుద్దామని పిలుపునిచ్చారు. రాబోయే కాలం తమదేనని ధీమా వ్యక్తం చేశారు.

### ఖమ్మంలో సభ పెట్టుకుందాం

కరీంనగర్ తర్వాత ఖమ్మంలో కూడా సభ పెట్టుకుందామని కెసిఆర్ తెలిపారు. ఖమ్మంలో అద్భుతమైన అభివృద్ధి చేశామని, కరీంనగర్ తర్వాత ఖమ్మంలో కూడా సభ పెట్టుకుందామని చెప్పారు. జిల్లాలో పార్టీ ఓడిపోయిందని ఎవరూ అధైర్యపడొద్దని, పార్టీ వీడి వెళ్లే నేతలతో బిఆర్ఎస్‌కు ఎలాంటి నష్టం లేదని పేర్కొన్నారు. నేతలు కలిసికట్టుగా పని చేసి, పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని సూచించారు. ప్రభుత్వానికి పాలనపై అవగాహన రావడం లేదు.ఈ క్రమంలోనే ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి ముగ్గురితో సమన్వయ కమిటీ ఏర్పాటు చేసుకోవాలని కెసిఆర్ సూచించారు. రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, పార్థసారధి రెడ్డితో కలిసి ఎంఎల్ఎ పల్లా రాజేశ్వర్ రెడ్డి మహబూబాబాద్, ఖమ్మం నియోజకవర్గాలను సమన్వయం చేసుకోవాలని చెప్పారు. రెండు నియోజకవర్గాల సిట్టింగ్ ఎంపిలపై నేతల నుంచి కెసిఆర్ అభిప్రాయాలు తీసుకున్నారు. నామ నాగేశ్వర రావు, మాలోత్ కవిత అభ్యర్థిత్వాలపై సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేశారు.

## బాబు మోహన్ సంచలన నిర్ణయం

- కెఎ పాల్ సారథ్యంలోని ప్రజాశాంతి పార్టీలో చేరిక



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** బిజెపికి రాజీనామా చేసిన బాబు మోహన్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. సోమవారం ఆయన కెఎ పాల్ సారథ్యంలోని ప్రజా శాంతి పార్టీలోకి చేరారు. బాబు మోహన్‌కు కండువా కప్పి కెఎ పాల్ తన పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ ఆఫీసులో సోమవారం కెఎ పాల్ మీడియాతో మాట్లాడారు. బాబు మోహన్ ప్రముఖ టాలీవుడ్ నటుడు. ఆ తర్వాత రాజకీయాల్లోకి వచ్చారు. రెండు సార్లు టిడిపి ఎంఎల్‌ఎగా, ఒకసారి టిఆర్ఎస్ ఎంఎల్‌ఎగా చేశారు. మంత్రిగానూ ఆయన బాధ్యతలు

వివరాలు 2లో

## 85 ఏళ్లు పైబడిన వారికే పోస్టల్ బ్యాలెట్ అవకాశం: సీఈవో

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** రాష్ట్రంలో 85 సంవత్సరాలు పైబడిన వారికే పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ అవకాశం కల్పిస్తున్నట్లు సీఈవో వికాస్‌రాజ్ తెలిపారు. గతంలో 80 సంవత్సరాల పైబడినవారికి అవకాశం ఇచ్చామని దానిని సవరణ చేస్తూ వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో 85 సంవత్సరాల పైబడిన వారితో ఓట్లు వేయించాలని అన్ని జిల్లా ఎన్నికల అధికారులకు సూచించారు.



## అభివృద్ధిలో రాష్ట్ర సర్కార్‌కు పూర్తి సహకారం అందిస్తాం: పిఎం మోడీ....

(మొదటి పేజీ తరువాయి)

స్పష్టం చేశారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి ముందుకు వెళ్తామని చెప్పారు.ఎన్నికల సమయంలోనే రాజకీయాలు అని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధికి సహకరించిన ప్రధాన మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాని రాకను 4 కోట్ల మంది ప్రజలు స్వాగతిసు_తున్నారు. ఎన్టీపీసీకి రాష్ట్ర ప్రభుత్వం పూర్థిగా సహకరిస్తోందని చెప్పారు. ఎన్టీపీసీ పవర్ ప్రాజెక్ట్ 4 వేల మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయాల్సి ఉంది కానీ 1600 మెగవాట్లకు పరిమితమైందని చెప్పారు. రాష్ట్రాభివృద్ధికి పెద్దన్నలా ప్రధాని మోదీ సహకరించాలని కోరారు. హైదరాబాద్ మెట్రోకు , మూసీ నది అభివృద్ధికి కేంద్ర సహకరించాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లో స్కైవేల నిర్మాణానికి రక్షణ శాఖ భూములు ఇచ్చినందుకు సీఎం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, గవర్నర్ తమిళ సై , ఎంపీ శ్రీ సోయం బాపురావు , ఎమ్మెల్యే శ్రీ పాయం శంకర్ , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి , తదితరులున్నారు.

## బాబు మోహన్ సంచలన నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

నిర్వర్తించారు. ఇటీవలే ఆయనకు, ఆయన తనయుడికి మధ్య విభేదాలు వచ్చాయి.ముఖ్యంగా రాజకీయాల విషయాల్లోనే ఈ విభేదాలు వచ్చాయి. ఆ తర్వాత బాబు మోహన్ పార్టీకి రాజీనామా చేశారు. బిజెపి అసెంబ్లీ ఎన్నికలకు టికెట్ ఇచ్చినా ఆయన స్వీకరించలేదు. బాబు మోహన్ పార్టీలో చేరడం గురించి కెఏ పాల్ మాట్లాడారు. బాబు మోహన్ చేసిన సేవలు అందరికీ సుపరిచితం అని వివరించారు. 1451 సినిమాల్లో ఆయన నటించి మెప్పించారని తెలిపారు. ఆయన జన్మించిన వరంగల్ నుంచి ప్రజా శాంతి పార్టీ తరపున లోక్ సభ ఎన్నికల బరిలో ఆయన దిగుతారని వెల్లడించారు. తెలుగు ప్రజలు ఇన్ని రోజులు, బిజెపి, బిఆర్ఎస్, టిడిపి, కాంగ్రెస్ పాలనలు చూశారని, ఒక్కసారి ప్రజా శాంతి పార్టీ పాలననూ చూడాలని కెఏ పాల్ సూచించారు. తెలంగాణలో బాబుమోహన్‌ను గెలిపించి బిజెపికి రిటర్న్ గిఫ్ట్ ఇవ్వాలని ప్రజలను కోరారు.

## రామోజీరావు వద్దకు సిఎం రేవంత్...

- గంటకు పైగా చర్చలు



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** రామోజీ గ్రూప్ సంస్థల ఛైర్మన్ రామోజీరావును సిఎం ఏ.రేవంత్ రెడ్డి సోమవారం మధ్యాహ్నం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఆదిలాబాద్ పర్యటన ముగించుకొని హైదరాబాద్‌కు చేరుకున్న సిఎం నేరుగా ఫిల్మ్ సిటీకి వెళ్లారు. గంటకుపైగా రామోజీ రావుతో వివిధ అంశాలను చర్చించారు. కొత్త ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత తెలంగాణలో అభివృద్ధి జరుగుతున్న తీరు, మారిన ప్రజాపాలన విధానాల పైనా మాట్లాడుకున్నారు.అటు దేశంలోనూ ఇటు రాష్ట్రంలోనూ సమకాలీన రాజకీయ పరిస్థితులను చర్చలు జరిపారు. లౌకికవాదాన్ని పరిరక్షించాల్సిన అవసరాన్ని, భవిష్యత్తులో అనుసరించాల్సిన వ్యూహాలు, పార్టీలు ప్రస్తుతం అనుసరిస్తున్న విధానాలపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ భేటీలో సిఎం వెంట సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంఎల్ఏ మల్ రెడ్డి రంగారెడ్డి, ఈనాడు ఎండి కిరణ్ కూడా ఉన్నారు.

## ఆ రాజ్యసభ స్థానానికి నడ్డా రాజీనామా

**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ:** జెపి అధ్యక్షులు జెపి నడ్డా రాజ్యసభ హిమచల్ ప్రదేశ్ స్థానం సభ్యత్వానికి సోమవారం రాజీనామా చేశారు. లోక్‌సభ ఎన్నికల ముందు ఈ పరిణామం జరిగింది. నడ్డా రాజీనామాను వెంటనే రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌కర్ ఆమోదించారు. నడ్డా ప్రస్తుతం హిమాచల్ ప్రదేశ్ నుం చి ఎగువసభకు ఎన్నికయ్యారు. ఈ స్థానాన్ని ఆయన వదులుకున్నారు. అయితే గత నెలలో గుజరాత్ నుంచి ఆయన ఏకగ్రీవంగా రాజ్యసభకు ఎన్నిక అయ్యారు. హిమాచల్ నుంచి క్రాస్ ఓటింగ్ కోణంలోనడ్డా గెలిచాడనే ఆరోపణలు వెలువడ్డాయి.



# కాంగ్రెస్ మోసపూరిత వైఖరిని క్షేత్ర స్థాయిలో ప్రజలకు వివరించాలి

- మీడియా, సోషల్ మీడియా వేదికగా ప్రజలను జాగృతం చేయాలి
- పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు దిశగా పార్టీ శ్రేణులు కృషి చేయాలి
- మార్చి 17 తో కాంగ్రెస్ 100 రోజుల పాలన పూర్తి చేసుకుంటున్నది
- హామీలు అమలు చేయని కాంగ్రెస్‌ను నిలదీయాలి
- బిఆర్ఎస్ అగ్రనాయకులు, మాజీ మంత్రి హరీశ్‌రావు



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** కాంగ్రెస్ మోసపూరిత వైఖరిని క్షేత్ర స్థాయిలో ప్రజలకు వివరించి చెప్పాలని బిఆర్ఎస్ అగ్రనాయకులు, మాజీ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. గల్లీలో కాంగ్రెస్ ఉన్నా, తెలంగాణ సమస్యలు ఢిల్లీ వేదికగా ప్రశ్నించేందుకు, పరిష్కరించేందుకు బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థులు గెలవాలని అన్నారు. ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థులు, ఆయా జిల్లాలకు చెందిన ఇతర ముఖ్య నేతలతో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు తెలంగాణ భవన్‌లో వేర్వేరుగా సమావేశం. పార్టీ అధినేత కెసిఆర్ ఆదేశాల మేరకు రానున్న పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి అనుసరించాల్సిన కార్యాచరణపై ఈ సందర్భంగా చర్చించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ, రాజీ పడకుండా, తెలంగాణ ప్రయోజనాలు కాపాడటం ఒక్క బిఆర్ఎస్‌తోనే సాధ్యం అవుతుందనే విషయాన్ని ప్రజలకు వివరించాలని చెప్పారు. కాంగ్రెస్ మోసాలపై నిలదీయాలని, ప్రజల్లో చర్చ జరిగేలా చూడాలని అన్నారు. అధికారంలోకి వచ్చి మూడు నెలలు కావస్తున్నా ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని పేర్కొన్నారు. రెండు మూడు హామీలు అసంపూర్తిగా అమలు చేసి అన్ని చేసినట్లు ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. రుణమాఫీ చెల్లించకుండా ప్రభుత్వం చోద్యం చూస్తున్నదని మండిపడ్డారు. కరెంట్ రాకపోవడం వల్ల రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, పొలాలకు నీరు అందక ట్యాంకర్లతో నీళ్ళు అందించే కాలం వచ్చిందని అన్నారు. కాలిపోయే మోటార్లు, పెలిపోయే ట్రాన్స్‌ఫార్మర్ల దుస్థితిని కాంగ్రెస్ మళ్ళీ తెచ్చిందని మండిపడ్డారు. అర్హులు అంటూ గ్యాస్ సబ్సిడీ 30 శాతం శాతం మందికే ఇస్తూ, మిగతా 70 శాతం వారికి మొండి చేయి చూపుతున్నారని అన్నారు. ఇలాంటి కాంగ్రెస్ మోసాలను ప్రజలకు ఇంటింటికీ వెళ్లి చెప్పాలని పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు.

### అడుగడుగునా కాంగ్రెస్‌ను నిలదీసే రోజులు ముందున్నాయి

మార్చి 17 తో కాంగ్రెస్ 100 రోజుల పాలన పూర్తి చేసుకుంటున్నదని, హామీలు అమలు చేయకుండా చోద్యం చూస్తున్న కాంగ్రెస్‌ను నిలదీయాలని హరీశ్‌రావు పేర్కొన్నారు. వానాకాలం వడ్లు బోనస్ ఇచ్చి కొనలేదని, వచ్చే యాసంగి పంటకు బోనస్ ఇచ్చి కొనుగోలు చేయాలని నిలదీయాలని చెప్పారు. కాంగ్రెస్ హామీలు అమలు కావాలంటే అనునిత్యం నిలదీసే బిఆర్ఎస్‌తోనే సాధ్యమవుతుందన్నారు. వాస్తవాలను ఎప్పటికపుడు అన్ని వర్గాల ప్రజలకు వివరించాలని సూచించారు. కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో ఇప్పటికే వ్యతిరేకత ప్రారంభమయ్యిందని, అడుగడుగునా కాంగ్రెస్‌ను నిలదీసే రోజులు ముందున్నాయని చెప్పారు. పక్కా ప్రణాళికతో ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు. మీడియా, సోషల్ మీడియా వేదికగా ప్రజలను జాగృతం చేయాలని పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు దిశగా పార్టీ శ్రేణులు కృషి చేయాలని కోరారు.

# మేడిగడ్డ బ్యారేజ్‌పై హైకోర్టులో విచారణ, ధర్మాసనం కీలక ఆదేశం

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** మేడిగడ్డ బ్యారేజ్ వ్యవహారంపై హైకోర్ట్‌లో సోమవారం విచారణ జరిగింది. మేడిగడ్డ బ్యారేజ్ కుంగడంపై ప్రభుత్వం జుడిషియల్ విచారణ కోరిన సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టు లేదా హైకోర్టు రిటైర్డ్‌జడ్జ్‌తో విచారణ జరిపించాలని ప్రభుత్వం కోరింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇప్పటికే విజిలెన్స్ ఎంక్వయిరీకి ఆదేశించినట్టు ప్రభుత్వం తెలిపింది. విజిలెన్స్ రిపోర్ట్ తర్వాత ఇంజనీర్లను విధుల నుండి తొలగించినట్లు కోర్టుకు ప్రభుత్వం తెలిపింది. మేడిగడ్డ బ్యారేజ్ కుంగడానికి కారణమైన అధికారులపై ఫైనల్ రిపోర్ట్ వచ్చాక చర్యలు తీసు కుంటున్నామని వివరించింది.ఈ ఘటనపై ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం నేషనల్ డ్యామ్స్ సేఫ్టీ అథారిటీకి లేఖ రాసింది. డ్యాం సేఫ్టీ అథారిటీ ఆరు గురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసింది. సెంట్రల్ వాటర్ కమిషన్‌ను ఇంప్లీడ్ చేయాలని పిటిషనర్‌కు హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ 4 వారాలకు తెలంగాణ హైకోర్టు వాయిదా వేసింది. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల డిజైన్ల నిర్మాణాన్ని పరిశీలించేందుకు నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ



నిపుణుల కమిటీని ఆదివారం (మార్చి 3) నియమించింది. కేంద్ర జల సంఘం మాజీ ఛైర్మన్ జె.చంద్రశేఖర్ అయ్యర్ సారథ్యంలో అయిదుగురు సభ్యులతో కమిటీని నియమించింది. ఇందులో యూసీ విద్యార్థి, ఆర్.పాటిల్, శివకుమార్ శర్మ, రాహుల్ కుమార్ సింగ్ సభ్యులుగా ఉన్నారు. ఎన్డీఎస్ఏ డైరెక్టర్ (టెక్నికల్) అమితాబ్ మీనా ఈ కమిటీకి మెంబర్ సెక్రెటరీగా వ్యవహరిస్తారు.మేడిగడ్డ బ్యారేజీలోని ఫియర్లు కుంగిపోవటంతో అప్రమత్తమైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం. సుందిళ్ల బ్యారేజీలపై సమగ్రంగా విచారణ జరపాలని ఫిబ్రవరి 13న నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీకి లేఖ రాసింది. మూడు బ్యారేజీల డిజైన్లతో పాటు నిర్మాణాలను నిపుణుల అధ్వర్యంలో అన్ని కోణాల్లో పరిశీలించాలని ఎన్డీఎస్ఏ విజ్ఞప్తి చేసింది. స్పందించిన నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఈ మూడు బ్యారేజీలపై కమిటీని నియమిస్తూ మార్చి 2వ తేదీ శనివారం రోజున ఉత్తర్వులు జారీ చేసింది. బ్యారేజీలను పరిశీలించి, కుంగు బాటుకు, పగుళ్లకు కారణాలను విశ్లేషించాలని, ఇప్పుడున్న పరిస్థితుల్లో చేపట్టాల్సిన ప్రత్యామ్నాయాలను సిఫారసు చేయాలని ఈ కమిటీకి సూచించింది. నాలుగు నెలల్లోపు తమ రిపోర్టును అందజేయాలని కమిటీకి నిర్ణీత గడువును విధించింది.

# అమరజవాన్ల కుటుంబాలకు ఢిల్లీ సర్కార్ రూ. 1 కోటి పరిహారం

**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ:** గత తొమ్మిదేళ్లలో దేశం కోసం ప్రాణాలర్పించిన 35 మంది అమరవీరుల కుటుంబాలకు, కరోనా మహమ్మారి కాలంలో ప్రజలకు సేవలందచేసే క్రమంలో వైరస్‌బారిన పడి మరణించిన 92 మంది కొవిడ్ వారియర్ల కుటుంబాలకు రూ. 1 కోటి చొప్పున నష్టపరిహారాన్ని ఢిల్లీ



ప్రభుత్వం అందచేసింది. ఈ విషయాన్ని ఢిల్లీ ఆర్థిక మంత్రి అతిషి సోమవారం రాష్ట్ర బడ్జెట్ సమర్పణ సందర్భంగా అసెంబ్లీలో వెల్లడించారు. అమరవీరుల త్యాగాలను, వారి సేవలను ఆమె ఈ సందర్భంగా గుర్తు చేస్తూ అమరవీరుల కుటుంబాలకు రూ. 1 కోటి చొప్పున నష్టపరిహారాన్ని ప్రకటించిన దేశంలోని ఏకైక ప్రభుత్వం తమదేనని చెప్పారు.కరోనా మహమ్మారి కాలంలో తమ ప్రాణాలను త్యాగం చేసిన 92 మంది కొవిడ్ వారియర్ల కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయంతోపాటు, రూ. 1 కోటి చొప్పున నష్టపరిహారం అందించామని ఆమె తెలిపారు. దేశ రాజధానిలో కొత్తగా నాలుగు కోర్టు పముదాయాలను ఢిల్లీ ప్రభుత్వం నిర్మించనున్నదని, ఇందుకోసం ఈ బడ్జెట్‌లో రూ. 3,098 కోట్లను కేటాయించామని అతిషి చెప్పారు. రోషిణి, కర్కర్ దూమ, శాస్త్రి పార్కు, రూస్ అవెన్యూలో కొత్త కోర్టు సము దాయాలను నిర్మించనున్నట్లు ఆమె తెలిపారు.

# జలమండలిలో వెలుగు చూస్తున్న అక్రమాలు

**- సప్లిమెంటరీ, ఆథరైజ్డ్ అమౌంట్ చెల్లించడంలో జాప్యం..**
**- ఎల్‌ఓసీకి మంగళం పలికి**
**- ఏఎంఎస్ కు తెరలేపిన అధికారులు**
**- లబోదిబోమంటున్న కాంట్రాక్టర్‌లు..**

**తెలంగాణ వీణ/హైదరాబాద్ సిటీ బ్యూరో:** ప్రభుత్వాలు మారుతున్న జలమండలి అధికారుల్లో మాత్రం మార్పు రావడం లేదు . ఇటీవల కాలంలో ఆపరేషన్ అండ్ మెయింటేనెన్స్ విభాగం ఆధ్వర్యంలో సెక్షన్ల వారీగా చేపడుతున్న వివిధ మరమత్తు పనులకు గాను సంబంధిత డివిజన్ కు సంబందించిన జనరల్ మేనేజర్ బోర్డు పరంగా వచ్చే ఎల్‌ఓసీ నుండి పనులు చేపట్టిన కాంట్రాక్ట ర్ లకు బిల్లులు చెల్లించే వారు. అయితే జలమండలి 2022 డిసెంబర్ 22వ తేదిన వార్షిక మెయింటేనేన్స్ పనులకు (ఏఎంఎస్)ను ప్రవేశపెట్టింది. దీంతో రెండు సంవత్సరాలు సెక్షన్ల వారీగా సేవరేజ్, వాటర్ సప్లై లో తలెత్తే మరమత్తులను చేపట్టేందుకు ఏఎంఎస్ లో టెండర్ ను సొంతం చేసుకున్న సదరు కాంట్రాక్టర్స్ పనులు చేపడుతున్నారు. ఇది ఇలా ఉండగా జలమండలి పరిధిలోని ఓఅండ్ఎం విభాగం పరిధిలోని ప్రతి సెక్షన్ల పనులకు గాను సంబందించిన బిల్లులకు ఖైరతాబాద్ లోనీ జలమండలి ప్రధాన కార్యాలయంలో ఉన్న డైరెక్టర్ ఆపరేషన్ స్థాయి అధికారి ఆమోదం తెలపాల్సి ఉంటుంది.మహానగరంలో మంచి నీటి సరఫరా, ము రుగు నీటి పారుదలను పర్యవేక్షించే వాటర్ బోర్డులో చిన్న కాంట్రాక్టర్లు ఏఎంఎస్ తో కష్టాల పాలవుతున్నారు. గత 15 నేలల నుంచి అధికారులు ఇష్టం వచ్చినట్లు వ్యాహరిస్తున్నారు. గతంలో ఓఅండ్ఎం డివిజన్లలో పనుల నిమిత్తం ఎల్‌ఓసీ కింద నిధులు మంజూరు చేసేవారు. ఈ నిధులు సంబంధిత డివిజన్ జనరల్ మేనేజర్ కనుసన్నులోనే ఖర్చు చేసేవాళ్ళు . అయితే ఇందులో భారీగా అవినీతి జరుగుతుందని భావించిన జలమండలి మాజీ ఎండి, ప్రస్తుత ఎంఏయుడి రాష్ట్ర ప్రిన్సిపాల్ సెక్రెటరీ దానకిషోర్ వార్షిక మెయింటేనేన్స్ పనులకు (ఏఎంఎస్)ను ప్రవేశపెట్టి, టెండర్ల అనంతరం సంబంధిత కాంట్రాక్టర్లకు ఏఎంఎస్ కింద సెక్షన్ల వారీగా పనులు కేటాయించడం జరిగింది. జలమండలిలో ఏఎంఎస్ పేరుతో మాయమాటలు చెప్పి ప్రతినెలా కాంట్రాక్టర్ల నుంచి కమిషన్లను ముక్కుపిండి వసూలు చేస్తున్నారు అధికారులు. దీంతో చిన్న చితక కాంట్రాక్టర్ లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మహానగరంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చర్యలు తీసుకుంటున్న జలమండలి చిన్న కాంట్రాక్టర్ల ను తీవ్ర ఇబ్బందులకు గురి చేసే విధానాలు కొనసాగుతున్నాయి. చిన్న చితక పనులు చేసుకుని జీవించే కాంట్రాక్టర్లపై పెను భారం పడుతోంది. ఈ క్రమంలో గతంలో ఆయ ఓఅండ్ఎం డివిజన్లలో అత్యవసర, ఇతర పనులు చేపట్టాల్సిన సందర్భంలో సంబంధిత డివిజన్ జిఎం కు అన్ని హక్కులుండేవి. పనులు చేపట్టిన తరువాత పరిధిలో ఎల్‌ఓసీ పేరుతో ఖర్చు వివరాలు బోర్డు ఓఅండ్ఎం డైరెక్టర్ స్థాయి అధికారికి నివేదించేవారు. అయితే రానురాను ఎల్‌ఓసీ విధానంలో చేయని పనులకు సైతం బిల్లులు పెడుతున్నారని చెప్పి, బోర్డు నిధులు పక్కదారి పడుతున్నయని బార్డులోని ఉన్నతాధికారులు భావించి వార్షిక మెయింటేనేన్స్ పనులకు గాను యాన్యువల్ మెయింటేనెన్స్ వర్క్స్ (ఏఎంఎస్)లో బాగంగా లికేజీలు, చౌకేజీలు , వాల్వల మరమత్తులు వంటి అనేక పనులు చేపడుతున్నట్లు పలువురు కాంట్రాక్టర్లు తెలిపారు. ఈ విషయంలో సంబంధిత కాంట్రాక్టర్ ల నుంచి జలమండలి అధికారులు రూ.40 నుంచి రూ.50 వేలు ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. జలమండలిలో గత 2022డిసెంబర్ నుంచి ఇప్పటి వరకూ 15 నెలలు గడిచినా పనులు చేపట్టిన కాంట్రాక్టర్లకు బిల్లు అమౌంట్ ను పూర్తిగా చెలించడంలేదు. ముఖ్యంగా ఓఅండ్ఎం-1 వైఖరిపై సంబంధిత కాంట్రాక్టర్ లు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఓఅండ్ఎం-1 డైరెక్టర్ స్పందించకపోవడంతో గత 15 నేలల నుంచి ఒకొక్క కాంట్రాక్టర్ కు సప్లిమెంటరీ అండ్ ఆథరైజ్డ్ అమౌంట్ కింద ప్రతి కాంట్రాక్టర్ కు రూ.7లక్షల నుంచి రూ.10లక్షల వరకూ బిల్లులు ఆగిపోయాయని కాంట్రాక్టర్ లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏఎంఎస్ లో పనులు చేపడుతున్న కాంట్రాక్టర్ లకు వచ్చే ప్రతినెల బిల్లులో సప్లిమెంటరీ అండ్ ఆథరైజ్డ్ అమౌంట్ కింద దాదాపు 40 నుంచి 50 శాతం బిల్లు అమౌంట్ అవడంతో సంబంధిత కాంట్రాక్టర్ లు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు. మొత్తానికి ఎల్‌ఓసీ కి మంగళం పలికిన అధికారులు ఏఎంఎస్ కు తెరలేపిన ఓఅండ్ఎంలో పనులు పూర్తి చేసిన అధికారులు కాంట్రాక్టర్ల కు సకాలంలో బిల్లులు చెల్లించడం లేదు. ఇకనైన జలమండలి ఏండి తగిన చర్యలు తీసుకోనీ ఏఎంఎస్ కింద పనులు పూర్తి చేసిన వారికి సకాలంలో కాంట్రాక్టర్ కు సప్లిమెంటరీ అండ్ ఆథరైజ్డ్ అమౌంట్ కింద ప్రతి కాంట్రాక్టర్ కు చెల్లించి తగిన న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

# అభ్యర్థుల ఎన్నికల వ్యయం వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలి


**- ఎన్నికల ప్రవర్తన నియమావళిని నిష్పక్షపాతంగా అమలు చేయాలి - శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌లు**




**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ఏలూరు:** ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థుల ఖర్చుల వివరాలను నామినేషన్ వేసిన దగ్గర నుండి ఎన్నికల వ్యయ పరిశీలనా బృందాలు నమోదు చేయడంలో, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో నిష్పక్షపాతంగా వ్యవహరించ్చాలని సంబంధిత అధికారులు, సిబ్బందిని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ఆదేశించారు.స్థానిక సి. ఆర్. రెడ్డి డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో సోమవారం ఫ్లయింగ్ స్క్వాడ్ టీం, వీడియో సర్వేలెన్స్ టీం, పరిశీలనా బృందాలు, స్టాటిక్ సర్వేలెన్స్, ఎం సి సి ,మీడియా సర్టిఫికేషన్ మానేటరింగ్ బృందాలకు నిర్వహించిన శిక్షణా తరగతుల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాటాడుతూ సంబంధిత బృందాలు ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను రెండు, మూడు సార్లు చదివి వాటిలోని అంశాలను పూర్తిగా అవగాహన చేసుకోవాలన్నారు. దానితోపాటు ఎప్పటికప్పుడు వచ్చే ఆదేశాలను, సూచనలను కూడా అవగాహనా చేసుకోవాలన్నారు. విధి నిర్వహణలో ఎక్కడా అలసత్వం గాని, పొరపాట్లు కు గాని ఆస్కారం లేకుండా చూసుకోవాలన్నారు. ఆయా బృందాలకు ఇచ్చే వాహనాలకు జి. పి . ఎస్. అమరిక కూడా ఉంటుందని, వారికి నిర్దేశించిన ప్రాంతాలలో సంబందించిన బృందాలు అన్ని ప్రాంతాలలో పర్యటించవలసి ఉంటుందన్నారు. శాసనసభ నియోజకవర్గానికి పోటీ చేసే అభ్యర్థి, రూ. 40 లక్షల వరకు ఖర్చు చేసేందుకు, పార్లమెంట్ నియోజకవర్గానికి పోటీ చేసే అభ్యర్థి 95 లక్షల రూపాయల వరకు ఖర్చు చేసేందుకు అనుమతి ఉందని, అంతకు మించి ఖర్చు చేస్తే, అర్హత కోల్పోయే అవకాశం ఉంటుందని, దీనిని దృష్టిలో ఉంచుకొని, ఆయా టీం లు అభ్యర్థులకు ఎప్పటికప్పుడు సంబంధిత ఎన్నికల వ్యయాలను తెలియ పరచాలన్నారు. ఎన్నికల కమిషన్ ఎలక్షన్ సీజర్స్ మేనేజ్మెంట్ సిస్టం అనే యాప్ ద్వారా ఎన్నికల వ్యయ వివరాలను ఎప్పటికప్పుడు సదరు యాప్ లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. వీడియో క్లిప్పింగ్స్ ను కూడా క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ర్యాలీ లు, సమావేశాలు ద్వారా నిర్వహించిన పార్టీ , అభ్యర్థుల ప్రచార ఖర్చులను నిర్ణయించిన రేట్లు ప్రకారం నమోదు చేయాలన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి మాట్లాడుతూ ఎన్నికల వ్యయ నియంత్రణ, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు పక్కాగా అమలు అయ్యేలా సంబంధిత బృందాల నిఘా ఉండాలన్నారు. వారికి నిర్దేశించిన విధులను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఈ విషయంలో సంబంధిత అధికారులు, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్నికల వ్యయ నమోదుకు సంబందించిన ఆమోద, ఆమోద యోగ్యం కాని వ్యయాలను అంచనా వేయడంలో సంబందించిన టీం లు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలకు సంబంధించి 'సి - విజిల్ ' యాప్ కూడా అందుబాటులో ఉందన్నారు. ఎన్నికల నిబంధలను విరుద్ధంగా వ్యవహరించే వారిపై 'సి - విజిల్ ' యాప్ లో ప్రజలు ఫిర్యాదు చేయవచ్చున్నారు. ఇన్కమ్ టాక్స్, వాణిజ్య పన్నుల శాఖ, వ్యయ పరిశీలన శాఖలు ఎన్నికల వ్యయ పరిశీలనలో సమన్వయంతో పనిచేయాలన్నారు. ఎన్నికల నేపథ్యంలో ఎవరైనా అధిక మొత్తంలో నగదు రవాణా చేసే సమయంలో సదరు నగదుకు సంబంధించి సరైన ఆధారాలు చూపించకపోతే సీజ్ చేయడం జరుగుతుందని, అదే విధంగా 10 లక్షల రూపాయలకు మించి నగదు రవాణా చేసే వారి వివరాలు ఆదాయపు పన్ను శాఖల అధికారులకు తెలియజేయాలన్నారు. తొలుత ఆయా బృందాలు నిర్వర్తించవలసిన విధులు, బాధ్యతలు, మార్గదర్శకాలకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మాస్టర్ ట్రైనీ చక్రపాణి సవివరంగా అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా ఆదాయపు పన్ను, వాణిజ్య పన్నుల శాఖ, ట్రెజరీ, ఎక్సయిజ్, తదితర శాఖల అధికారులు, సంబంధిత వివరాలను తెలియజేసారు. సమావేశంలో డి ఆర్ వో పుష్పామణి, ఐ టి డి ఏ ప్రాజెక్ట్ అధికారి ఎం. సూర్య తేజ, జిల్లా పరిషత్ సీఈఓ కె. సుబ్బారావు, ఆర్డీఓ లు ఎన్ .ఎస్.కె. ఖాజావలి , కె. అద్దయ్య , భవాని శంకరి, జిల్లా ఖజానాధికారి టి. కృష్ణ, ఎల్డిఎం డి. నీలాద్రి , కలెక్టరేట్ ఏ .ఓ కె. కాశీ విశ్వేశ్వరరావు, పలువురు పోలీసు అధికారులు, ప్రభృతులు పాల్గొన్నారు.

# స్పందనకు 208 అర్జీలు..

**- జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్**



**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ఏలూరు:** రాష్ట్ర ప్రభుత్వం స్పందన కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యమిస్తోందని స్పందనకు వచ్చే ప్రతి అర్జీని నిర్దేశ గడువులోపు నాణ్యతతో, పూర్తిస్థాయిలో సంతృప్తికరంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని కలెక్టర్ వె . ప్రసన్న వెంకటేష్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఏలూరు కలెక్టర్ కార్యాలయంలోని గౌతమి సమావేశ మందిరంలో జిల్లాస్థాయి స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వె . ప్రసన్న వెంకటేష్ ,జాయింట్ కలెక్టరు బి లావణ్య వేణి, డీఆర్వో డి. పుష్ప మణి, జడ్పీ సీఈవో కే. ఎస్. ఎస్. సుబ్బారావు , డిఆర్డిఏ. పిడి విజయరాజు, ఆర్డిఓ ఎస్.కె ఖా జావల్లి , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం ముక్కంటి లతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పౌర సరఫరా సేవలు, నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకం , పెన్షన్లు, సర్వే, ఉపాధి, భూ సర్వే, ఎలక్ట్రికల్, తదితరాలకు సంబంధించి మొత్తం208 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ స్పందన కార్యక్రమం కింద అందిన అర్జీల పరిష్కారంలో నాణ్యత ప్రధానమైనదని పేర్కొన్నారు. నాణ్యతను పర్యవేక్షించేందుకు జిల్లా స్థాయిలో ప్రత్యేక కమిటీ పనిచేస్తోందన్నారు. స్పందన పరిష్కార నివేదికకు అర్జీదారుని సమస్య పరిష్కారానికి సంబంధించిన ఫోటోలను తప్పనిసరిగా జత చేయాలని అధికారులను ఆదేశించారు.వచ్చిన అర్జీలలో కొన్ని:కామవరపుకోట మండలం పె రిశెట్టి గూడెం మునకు చెందిన పి. ఏసురత్నం తమ పొలంలోని ఒక ఎకరం అన్ పోస్టింగ్ తొలగించి పోస్టింగ్ సరిచేసి నా పేరున ఆన్లైన్ చేసి అడంగల్లోకి ఎక్కించమని అర్జీ అందజేశారు చేశారు. టి నరసాపురం మండలం తిరుమల దేవి పేట చెందిన కే నాగేశ్వరరావు తమ తల్లి ద్వారా సంక్రమించిన భూమికి తమ పేరున పాసుబుక్ ఇప్పించవలసిందిగా అర్జీ అందజేశారు.దెందులూరు చెందిన రామ్మోహన్రావు తమ ఇంటిలోనికి వెళ్లడానికి వెళ్లే దారిని సరిహద్దుదారులు ఆక్రమించుకొని దౌర్జన్యం చేస్తున్నారని సర్వే చేయించి దారి ఏర్పాటు చేసి న్యాయం చేయమని అర్జీ అందజేశారు. జంగారెడ్డిగూడెం నాగుల గూడెం చెందిన ఆదిలక్ష్మి తమ గ్రామంలోని పంచాయతీ చెరువు గండి బడి చాపలు కొట్టుకుని పోయాయని నష్టం వె వచ్చిందని ఈ సంవత్సరానికి లీజు పాట తమకు ఉచితంగా మంజూరు చేయించమని అర్జీ అందజేశారు. చాట్రాయికి చెందిన కే. వేణుగోపాల్ రెడ్డి తమ పలం సర్వేనెంబర్ 430 లో గల మూడు ఎకరాలు భూమిని సర్వే చేయించి ఆన్లైన్ చేయించమని అర్జీ అందజేశారు.కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు , కలెక్టరేట్ సెక్షన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టెట్, టీఆర్టీ పరీక్ష షెడ్యూల్ మార్చండి.. ఏపీ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం





**తెలంగాణ వీణ/అమరావతి:** ఏపీలో జరుగుతోన్న టెట్, టీఆర్టీ పరీక్షలకు సంబంధించి షెడ్యూల్‌ను మార్చాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. పరీక్షల మధ్య 4 వారాల సమయం ఉండాలని, రాత పరీక్ష తర్వాత 'కీ'పై అభ్యంతరాల స్వీకరణకూ సమయం ఇవ్వాలని సూచించింది.2018లో జరిగిన టెట్, టీఆర్టీ మధ్య తగిన సమయం ఇచ్చారని, ఇప్పుడు మాత్రం హడా విడిగా నిర్వహిస్తున్నట్లుగా ఉందని కోర్టు అభిప్రాయపడింది..

## తెల్లరేషన్ కార్డులు లేక.. గ్రేటర్‌లో 23 లక్షల మందికి అందని గృహజ్యోతి

**- గ్రేటర్‌లో 200 యూనిట్లు వాడే వారు 34 లక్షల మంది**
**- మూడింట ఒకవంతుకే పథకం వర్తింపు**
**- మొదలైన లబ్ధిదారులకు జీరో బిల్లుల జారీ**
**- లబ్ధిపొందని వారికి మరో అవకాశం**

**తెలంగాణ వీణ/హైదరాబాద్ :** ఎంతో ఆర్భాటంగా ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని ప్రచారం చేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం అరకొరగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తోంది. కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై ఎన్నో ఆశలు పెట్టుకున్న ప్రజలకు తీవ్ర నిరాశే ఎదురవుతున్నది. 200 యూనిట్లలోపు విద్యుత్‌ను వినియోగించే వారందరికీ ఉచిత విద్యుత్ పథకం అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రకటనలు గుప్పించింది. తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత.. అడ్డగోలు నిర్ణయాలతో తాము ఇచ్చిన హామీలకే తూట్లు పొడుస్తోంది. అందుకు నిదర్శనమే గృహజ్యోతి పథకం.**34 లక్షల మందికి పైగా..**గ్రేటర్‌లో 200 యూనిట్ల విద్యుత్ వాడే వారు 34 లక్షల మందికి పైగా ఉన్నారు. అందులో కేవలం మూడింట ఒక వంతు మంది వినియోగదారులకే ఈ పథకాన్ని అమలు చేస్తూ..కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పగా ప్రచారం చేసుకుంటున్నది. దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టీఎస్ఎస్‌పీడీసీఎల్) పరిధిలోని ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 9 సర్కిళ్లలో గృహజ్యోతి పథకాన్ని శుక్రవారం నుంచి అమలు చేస్తూ..లబ్ధిదారులకు జీరో బిల్లులు జారీ చేస్తున్నారు. తెల్లరేషన్ కార్డు ఉన్న వారికి మాత్రమే అమలు చేసేలా చర్యలు చేపట్టారు. 9 సర్కిళ్లలో విద్యుత్ శాఖ అధికారులు ఇంటింటికీ వెళ్లి ఇప్పటికే గుర్తించిన లబ్ధిదారులకు జీరో కరెంటు బిల్లులు అందజేశారు. **మొత్తం 48 లక్షల మంది వినియోగదారులు..** గ్రేటర్ పరిధిలో మొత్తం 48 లక్షల మంది గృహ విద్యుత్ వినియోగదారులు ఉండగా, అందులో సుమారు 34 లక్షల వరకు 200 లోపు యూనిట్లు వాడుతున్నట్లు డిస్కంలో లెక్కలు ఉన్నాయి. ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులు, తెల్ల రేషన్ కార్డు నిబంధనతో విద్యుత్ శాఖ అధికారులు ఫిబ్రవరి లో గృహజ్యోతి పథకం లబ్దిదారులను గుర్తించే కార్యక్రమాన్ని చేపట్టారు. నెల చివరి నాటికి గ్రేటర్ పరిధిలోని 9 సర్కిళ్లలో మొత్తం 11 లక్షల మంది విద్యుత్ వినియోగదారులు మాత్రమే గృహ జ్యోతి పథకం కింద అర్హులుగా గుర్తించారు.మార్చి 1 నుంచి జీరో బిల్లులను జారీ చేస్తున్నారు. తెల్ల రేషన్ కార్డు లేకపోవడం వల్ల సుమారు 23 లక్షల మంది వరకు ఉచిత విద్యుత్ పథకమైన గృహజ్యోతిని పొందలేకపోతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ ద్వారా సుమారు 19.85 లక్షల మంది 200 యూనిట్లలోపే కరెంటును వినియోగిస్తున్నామని, తమకు ఈ పథకాన్ని అమలు చేయాలని దరఖాస్తు చేసుకోగా, అందులో కేవలం 11 లక్షల మందికి మాత్రమే తెల్ల రేషన్ కార్డులు ఉండటంతో వారికే ప్రభుత్వం అవకాశం కల్పించింది.**మరో అవకాశం..**తెల్లరేషన్ కార్డు ఉండి గృహ జ్యోతి పథకానికి అర్హత పొందని వారి కోసం మరో అవకాశం కల్పిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.ఆరు గ్యారెంటీల అమలు కోసం నిర్వహించిన ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకోని వారు కొత్తగా మరోసారి దరఖాస్తు చేసుకోవాలని సూచిస్తూ మార్గదర్శకాలను జారీ చేసింది. జీహెచ్ఎంసీ పరిధిలో నివాసముండే వారు సర్కిల్ కార్యాలయాలు, మున్సిపాలిటీల పరిధిలో ఉండే వారు ఆయా కార్యాలయాల్లో గృహజ్యోతి పథకం లబ్ధికోసం అవసరమైన ఆహార భద్రత కార్డు, ఆధార్ కార్డు, విద్యుత్ బిల్లును ఇవ్వాలని సూచించారు.





తాడేపల్లి సీఎం కార్యాలయం నందు, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కిసాన్సల్ అధ్యక్షులు జెట్టి గురునాధరావు, మాజీ జెడ్పిటిసి ముప్పిడి శ్రీనివాసరావు. పాల్గొన్న జిల్లా ఇంచార్జ్, ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ల నాని, రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి

– తెలంగాణ వీణ/తాడేపల్లి

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ పట్టివేత



**తెలంగాణ వీణ/చింతలపూడి:** అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు పట్టుకున్న చింతలపూడి ఎస్సై కుటుంబరావు,చింతలపూడి ఎర్రగుంటపల్లి గ్రామంలో, అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని, రెండు టన్నుల న్నారా పట్టుకున్నట్లు తెలిపారు. పట్టుకున్న రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లై కి డిపార్ట్మెంట్ కి అప్పజెప్పినట్లు తెలిపారు.

## నార్సింగిలో మరో హిట్ అండ్ రన్ కేసు..

**- సీసీ పుటేజీని పరిశీలిస్తున్న పోలీసులు**




**తెలంగాణ వీణ/హైదరాబాద్ :** రంగారెడ్డి జిల్లా నార్సింగిలో మరో హిట్ అండ్ రన్ కేసు నమోదైంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఔటర్ రింగు రోడ్డుపై రోడ్డు క్రాస్ చేస్తున్న ఓ యువకుడిని గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో సదరు యువకుడు అక్కడిక్కడే మృతి చెందాడు. గచ్చిబౌలి నుంచి ఎయిర్ పోర్ట్‌కు వెళ్తుండగా ప్రమాదం చోటు చేసుకుంది.యువకుడిని ఢీ కొట్టిన ఆగకుండా వెళ్లిపోయింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరు కున్నారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ దవా ఖానకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్‌ల వద్ద సీసీ ఫుటేజీని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మైలార్‌దేవ్‌పల్లిలో భార్యను బండరాయితో కొట్టి చంపిన భర్త

**తెలంగాణ వీణ/హైదరాబాద్ :** అనుమానం పెనుభూతమైంది. కలకాలం భార్యతో కలిసి ఉంటానని అగ్నిసాక్షిగా మనువాడిన వాడే ఆమె పాలిట యముడయ్యాడు. భార్య వివాహేతర సంబంధం పెట్టుకుందనే అనుమానంతో దారుణంగా హతమార్చాడు. ఈ విషాదకర సంఘటన రంగారెడ్డి జిల్లాలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..ఛత్తీస్‌గఢ్‌కు చెందిన సాహు, మధుమిత దంపతులు బతుకుదెరువు కోసం వచ్చి మైలార్‌దేవ్‌పల్లిలో పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషింకు టున్నారు. భార్య మధుమితపై అనుమానం పెంచుకున్న సాహు బండరాయితో ఆమె తలపై మోదీ హత్య చేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరు కొని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# మా ధర మాదే!

**- ఎమ్మార్పీతో సంబంధం లేదు**
**- ఈ వైన్ షాప్ నిర్వాకుడు రూటే వేరు**
**- పై అధికారులకు ఫిర్యాదు**
**- నిఘా పెట్టి వైన్ షాప్ ను సీజ్ చేసిన అధికారులు**











**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**మా ధర మాదే.. ఎమ్మార్పీతో సంబంధం లేదు.. అన్నట్లుగా ఈ వైన్ షాప్ నిర్వాకుడు రూటే సపరేటుగా ఉందని కొంతమంది మద్యం ప్రియులు చర్చించుకోవడం గమనార్హం.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం పరిధిలోని కొన్ని వైన్ షాపులలో గుట్టు చప్పుడుగా మద్యాన్ని అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు ప్రచారం జరుగుతున్న విషయం అందరికీ తెలిసిందే. వైన్ షాప్ ల ముందు మద్యం పేర్ల సంబంధించిన లిస్టు ధరల పట్టిక ఏర్పాటు చేయాల్సి ఉండగా దీనిని ఎవరు పాటించడం లేదని సామాజిక కార్యకర్తలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. వైన్ షాపుల్లో ఎమ్మార్పీ ధర కంటే మధ్యాన్ని అధిక ధరలకు విక్రయిస్తున్నట్లుగా కొందరు పై అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఈ ఫిర్యాదును అందుకున్న అధికారులు ఇటీవల కాలంలో ఒకటి రెండు వైన్ షాప్ లపై దాడులు నిర్వహించినట్లు ప్రచారం ఉంది. అయితే ఇది ఇలా ఉండగా తాజాగా కొత్తగూడెం మున్సిపల్ పరిధిలోని రామవరం ప్రాంతంలో ఉన్న షాప్ నెంబర్–11 బుచ్చిరాజం వైన్ షాప్ లో మద్యంను అధిక ధరలకు విక్రయిస్తున్నట్లుగా పై అధికారులకు సమాచారం అందడంతో వారు రంగంలోకి దిగి నిఘా పెట్టి పరిశీలించగా ఎమ్మార్పీ కంటే ఎక్కువగా అమ్ముతున్నట్లు తెలియడంతో వారు వెంటనే అట్టి వైన్ షాపును సీజ్ చేయడం జరిగింది. ఈ వైన్ షాప్ సీజ్ తో మిగతా వైన్ షాప్ ల నిర్వాహకులు అప్రమత్తం అయ్యారు. ఏది ఏమైనప్పటికీ వైన్ షాప్ లలో దోపిడి దందాపై పై అధికారులు నిఘా పెట్టడంతో భద్రాద్రి జిల్లా కేంద్రంలో చర్చనియాంశంగా మారింది. జిల్లా కేంద్రంలో మద్యం సిండికేట్ పై బిఎస్పి నాయకుడు ఎర్ర కామేష్ పోరాటం చేస్తున్నాడు. రామవరం బుచ్చి రాజం వైన్ షాపులో మద్యాన్ని ఎక్కువ ధరకు అమ్మడం సహించరానిదని మండిపడ్డారు. మద్యం ప్రియులను దోచుకోవడం లక్ష్యంగా కొన్ని వైన్ షాపులు ఉండడం విచారకరమన్నారు. మద్యం సిండికేట్ రాకెట్ పై గట్టి చర్యలు చేపట్టాలని ఎర్ర కామేష్ డిమాండ్ చేశారు.

# ఇంజినీరింగ్ పూర్తి చేసిన విద్యార్థి అమెరికాలో స్థిరపడ్డ గోపాల్ టి.కె. కృష్ణ ఐదు కోట్ల విరాళం





**తెలంగాణ వీణ/ఓయూ:** ఉస్మానియా విశ్వవిద్యాలయ చరిత్రలో చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. ఒకే రోజు పూర్వ విద్యార్థులు, సీఎస్ఆర్ కింద వచ్చిన నిధులతో రెండు తరగతి గదుల భవన సముదాయాలకు శంఖు స్థాపన చేశారు. మైనింగ్, ఎలక్ట్రికల్ విభాగాలకు త్వరలోనే నూతన తరగతి గదుల భవనాలు అందుబాటులోకి రానున్నాయి. ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన ఎలక్ట్రికల్ విభాగంలో 1968లో ఇంజినీరింగ్ పూర్తి చేసిన ఓ విద్యార్థి.... ఐదు కోట్ల విరాళం ప్రకటించారు. తన గురువు ప్రొఫెసర్ వై. నరసింహ్మన్ పేరుమీద ఎలక్ట్రికల్ విభాగం తరగతి గదుల సముదాయాన్ని నిర్మించాలని అమెరికాలో స్థిరపడ్డ.... గోపాల్ టి.కె. కృష్ణ ముందుకు వచ్చారు. ఇందుకు అవసరమైన పది కోట్ల రూపాయల వ్యయంలో 5 కోట్లు ఇస్తానని ప్రకటించి... ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య దండెబోయిన రవిందర్ యాదవ్, రిజిస్ట్రార్ ఆచార్య పి. లక్ష్మినారాయణ, ఓఎస్డీ ఆచార్య బి. రెడ్యానాయక్, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి. చంద్రశేఖర్, ఉన్నత విద్యామండలి కార్యదర్శి ఆచార్య శ్రీరాం వెంకటేశ్, ఎలక్ట్రికల్ విభాగాధిపతి ఆచార్య ఇ. విద్యాసాగర్, ప్రొఫెసర్ మంగు, పూర్వ విద్యార్థ సంఘం అధ్యక్షుడు డాక్టర్ విజయ్ దేవరకొండ లతో కలిసి గోపాల్ టి.కె కృష్ణ ఇవాళ భవన నిర్మాణానికి శంఖు స్థాపన చేశారు.మైనింగ్ ఇంజినీరింగ్ విభాగం భవనం కోసం సీఎస్ఆర్ కింద యన్ టీ పీ సీ 2 కోట్లు అందించింది. మైనింగ్ ఇంజినీరింగ్‌కు చెందిన 1960 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థి తెల్లా గోపాలరావు రూ. 85 లక్షల విరాళాన్ని ప్రకటించారు. అలుమ్ని ఆఫ్ మైనింగ్ ఇంజనీర్స్ (ఓయూ, కేయూ) అసోసియేషన్, అలుమ్ని అసోసియేషన్, యూ సీ ఈ , ఓయూ ఫౌండేషన్‌తో కలిసి, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల నుండి నిధులను మరింత సమీకరించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు.ఈ సందర్భంగా గోపాల్ టి.కె. కృష్ణ మాట్లాడుతూ... తాను చదివిన విద్యాసంస్థకు ఏదైనా చేయాలనే తన చిరకాల వాంఛ నెరవేరిందని అన్నారు. ఇందుకు అవకాశం కల్పించిన ఓయూ అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తాను చదువుకునే రోజుల్లో భోజనం చేసే క్యాంటీన్ లోనే అల్పాహారాన్ని తీసుకున్నారు. పాతజ్ఞాపకాలను నెమరువేసుకూంటూ.... తాను అనుభవించిన పేదరికాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. నాటి పేదరికం వల్లే ఈ రోజు ఇలా నిలబడగలిగానని... పేదరికం వల్లే ప్రపంచాన్ని అన్ని కోణాల్లో చూడగలిగానని వివరించారు. ఉపకులపతి ఆచార్య రవిందర్ యాదవ్ మాట్లాడుతూ... విద్యాసంస్థల్లో పూర్వ విద్యార్థులు నాల్గవ స్తంభంగా కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. అకడమిక్ వాతావరణాన్ని, మౌళిక వసతులను బలోపేతం చేసేందుకు కృషి చేయాలని కోరారు. ఐదు కోట్ల విరాళంతో చరిత్ర సృష్టించిన గోపాల్ టి కె కృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. యూనివర్సిటీలో మౌలిక సదుపాయాలను మెరుగు పరచడంలో పూర్వ విద్యార్థుల సంఘాలు, ఓయూ ఫౌండేషన్ అవిశ్రాంతంగాకృషి చేస్తున్నాయని కొనియాడారు.గోపాల్ టి.కె కృష్ణ దంపతులను ఎలక్ట్రికల్ విభాగం, యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ వేర్వేరుగా ఘనంగా సత్కరి ంచాయి. పూర్వ విద్యార్థులతో పాటు ఎలక్ట్రికల్, మైనింగ్ ఇంజి నీరింగ్ మాజీ, ప్రస్తుత ఫ్యాకల్టీ సభ్యులు, విద్యార్థులు, పరిశోధక విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పరిశ్రమల్లో మాక్ డ్రిల్ నిర్వహణ



**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ఏలూరు:** జిల్లాలోని పరిశ్రమలలో అనుకోని ప్రమాద సమయంలో ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు “ మాక్ డ్రిల్ “ నిర్వహిం చాలని జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులో సోమవారం పరిశ్రమలలో “మాక్ డ్రిల్” నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో జేసీ సమీక్షించారు. ఈ సందర్భంగా జేసీ లావణ్య వేణి మాట్లాడుతూ రాష్ట్రంలోని పలు పరిశ్రమలలో జరిగిన ప్రమాదాల కారణంగా పరిశ్రమలోనే కాక పరిసర ప్రాంతాలలోని పలు ఆస్తి, ప్రాణనష్టాలు సంబవించాయన్నారు. మన జిల్లాలో అటువంటి పరిస్థితి ఎదురుకాకుండా విపత్కర పరిస్థితిలో సంబంధిత పరిశ్రమల సిబ్బంది విపత్తును ఎదుర్కొనేలా సిద్ధం చేయడానికి ఇటువంటి “మాక్ డ్రిల్స్” ఉపయోగపడతాయన్నారు. జిల్లాలోని పరిశ్రమలలో అనుకోని ప్రమాదాల సమయంలో సిబ్బందిని అప్రమత్తం చేయడం ద్వారా పెద్దఎత్తున ఆస్థి, ప్రాణ నష్టాల జరగకుండా నివారించవచ్చన్నారు. ఇందుకు సంబంధించి జిల్లాలోని పెద్దతరహా పరిశ్రమలలో ముఖ్యంగా రసాయనిక పరిశ్రమలలో ప్రమాదాల సమయంలో ప్రమాదాల నివారణ, ప్రమాదాల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్త చర్యలు సిబ్బందికి అవగాహన కలిగించడం, అదే సమయంలో ప్రమాదం అనంతరం వివిధ శాఖలు ప్రమాద తీవ్రతను తగ్గించడం, క్షతగాత్రులకు చికిత్స, పరిసర ప్రాంతాల ప్రజలను తరలించడం, కాలుష్యాల నివారణ, తదితర అంశాలపై సంబంధిత శాఖలు తీసుకోవలసిన చర్యలపై కూడా “మాక్ డ్రిల్” లో తెలియజేయడం జరుగుతుందన్నారు. ముందుగా ఉంగుటూరు మండలంలోని ప్రిజం జాన్సన్ టైల్స్ పరిశ్రమలో ఈనెల 7వ తేదీ ఉదయం 8. 30 ని.లకు “మాక్ డ్రిల్” నిర్వహించాలని, ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు అందరూ పాల్గొనాలని జేసీ ఆదేశించారు. జిల్లాలోని అన్ని పరిశ్రమలలో భద్రతా చర్యలను, పరికరాలను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించాలని జేసీ ఆదేశించారు. కార్యక్రమంలో డిపిఓ తూతిక శ్రీనివాస్ విశ్వనాథ్, రవాణా శాఖ ఉప కమీషనర్ ఎస్. శాంతకుమారి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. శర్మిష్ట, ఇన్స్పెక్టర్ అఫ్ ఫ్యాక్టరీస్ ఏ . శ్రీనివాసరావు, డిప్యూటీ ఇన్స్పెక్టర్ అఫ్ ఫ్యాక్టరీస్ త్రినాధరావు, కాలుష్య నియంత్రణ మండలి ఈ ఈ వెంకటేశ్వరరావు, జిల్లా ఆసుపత్రి సేవల సమన్వయాధికారి డా. పాల్ సతీష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వెస్ట్ బెంగాల్ రాష్ట్రంలోని సందేశ్ ఖాళీ ఘటనలోనీ నిందుతులని ఉరితీయాలి

### ఏబీవీపి స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ ఆలివేలి రాజు



**తెలంగాణ వీణ/ఓయూ:** గత కొన్ని రోజులుగా దేశం అంతా చర్చ జరగుతున్న ఘటన వెస్ట్ బెంగాల్ రాష్ట్రంలోని సందేశ్ ఖాళీ. వెస్ట్ బెంగాల్ రాష్ట్రంలోని అధికార పార్టీ నాయకులు,షాజహాన్ షేక్ మరియు అతని అనుచరులు అధికారాన్ని ఆసరాగా పెట్టుకొని సందేశ్ ఖాళీ ఒక మారు మూల గిరిజన తెగ ప్రాంతంలోని ప్రజల పై దాడులు చేయడం, మహిళలను తమ స్వంత పార్టీ కార్యాలయల్లో లైంగిక దాడుల చేయడం, హత్యాచారలకు గురి చేయడం సిగ్గు చేటు. ఆ గిరిజన తెగకు సంబంధించిన భూములని లాక్కొని ప్రజలని హింసించిన ఇప్పటికీ కూడా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఈ ఘటన పై స్పందించకపోవడం ఏంటాని ఆయన మండిపడ్డారు. డాటర్ ఆఫ్ వెస్ట్ బెంగాల్ గా చెప్పుకుంటున్న మమత బెనర్జీ మీకూ మీ పార్టీకి ఆ రాష్ట్రంలో అధికారం ఇచ్చింది దేనికేనా అని యావత్ దేశంలోని విద్యార్థి ,మహిళాలోకం అంత ప్రశ్నిస్తుంది .వెంటనే సందేశ్ ఖాళీ ఘటనలోని నిందితులను కఠినంగా శిక్షించాలి. అక్కడి ప్రజలకి న్యాయం జరగాలని రేపు అనగా మార్చ్ 5 న తెలంగాణలోని అన్ని యూనివర్సిటీ కేంద్రాల్లో నాయకుల దిష్టిబొమ్మ దహన కార్యక్రమాలు ఉంటాయి అని ఆయన తెలిపారు.

## జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబెర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్




**తెలంగాణ వీణ/ఉప్పల్:** జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ గా బన్నాల గీతా ప్రవీణ్ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ మెంబర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, సోమవారం తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ని, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని , హైదరాబాద్ నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ని, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి వారికి స్టాండింగ్ కమిటీ మెంబర్ గా అవకాశం ఇచ్చినందుకు వారికి శాలువా పండ్ల బొకేతో సత్కరించి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. స్టాండింగ్ కమిటీ మెంబర్ కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ మూడు సంవత్సరాలు కార్పొరేటర్ గా నా కష్టాన్ని నా పనితనాన్ని గుర్తించి నా పైన నమ్మకాన్ని ఉంచి నాకు ఈ అవకాశం కల్పించిన కెసిఆర్ కి, కేటీఆర్ కి, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కి, ముఖ్యంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా డివిజన్లోని టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులందరూ మూడు సంవత్సరాలు నాతో పాటు అన్ని కార్యక్రమాలలో నాకు తోడు ఉంటూ అన్ని కార్యక్రమాలను విజయవంతం చేసి నాకు ఈ స్టాండింగ్ కమిటీ అవకాశం వచ్చే విధంగా సహకరించిన ప్రతి ఒక్క నాయకుడికి, నాయకురాళ్ళకి పేరుపేరునా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.

## జై గౌడ్ ఉద్యమం జాతీయ ప్లీనరీ, జాతీయ నూతన కమిటీ కార్యక్రమం

**తెలంగాణ వీణ/ఓయూ:** జై గౌడ్ ఉద్యమం జాతీయ ప్లీనరీ, జాతీయ నూతన కమిటీ కార్యక్రమాన్ని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలోని రూమ్ నంబర్ 57 లో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటు చెసిన జాతీయ కమిటీని జై గౌడ్ ఉద్యమం జాతీయ అధ్యక్షుడు వట్టికూటి రామారావు గౌడ్ ప్రకటించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన వారికి రామారావు గౌడ్ నియామక పత్రాలు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవిత చరిత్రను సిబిఎస్ఈ సిలబస్ లో పెట్టాలని డిమాండ్ చేశారు. అలాగే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి పాపన్న మహారాజ్ పేరు పెట్టాలని కోరారు. గత 16సంవత్సరాలుగా పాపన్న గౌడ్ చరిత్రపై జై గౌడ్ ఉద్యమం పోరాటం చేస్తుందని అన్నారు. పాపన్న మహారాజ్ జీవిత చరిత్రను దేశ వ్యాప్తంగా తీసుకొని పోవాలని అన్నారు.




## ఘనంగా ముగిసిన హరేకృష్ణ నామ సంకీర్తన కార్యక్రమం



**తెలంగాణ వీణ/హైదరాబాద్ సిటీ బ్యూరో:** హైదరాబాద్ హరేకృష్ణ నామ్ సంకీర్తన కమిటీ ఆధ్వర్యంలో పాతబస్తీ కులీకుతుబ్ షా స్టేడియంలో శని,ఆదివారాలు రెండురోజుల పాటు నిర్వహిస్తున్న హరేకృష్ణ నామ్ సంకీర్తన కార్యక్రమం ఆదివారం రాత్రి ఘనంగా ముగిసింది.ముగింపు కార్యక్రమంలో చార్మినార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కె.వెంకటేష్,చార్మినార్ ఇన్స్పెక్టర్ కె.చంద్రశేఖర్ లు ముఖ్యఅతిదులుగా హాజరై రాధాకృష్ణులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశ సంస్కృతి సాంప్రదాయాలు చాల గొప్పవని అన్నారు.హైదరాబాద్ పాతబస్తీలో బెంగాలీలు ప్రతి సంవత్సరం ఆనవాయితీగా హరేకృష నామ సంకీర్తన ఉత్సవాలు జరుపుకోవడం అభినందనీయమని అన్నారు.బెంగాలీ ప్రజలకు ఈ సందర్భంగా వారు శుభాకాంక్షలు తెలిపారు.బెంగాలీ రాష్ట్ర సమితి అధ్యక్షుడు రవి దీపాంకర్ పాల్ అతిధులను శాలువాతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.కార్యక్రమంలో బెంగాలీ మహిళా విభాగం అధ్యక్షురాలు మందిరనస్కార్,నిమయ్ మల్లిక్, వికాస్,శంకర్,జాగో వేలాదిమంది బెంగాలీలు పాల్గొన్నారు.

## 6న ఆవిర్భావ సభని విజయవంతం చేద్దాం

### - తెలంగాణ స్టూడెంట్స్ పరిషత్ (టీఎస్పీ)రాష్ట్ర అధ్యక్షులు బారి అశోక్ యాదవ్




**తెలంగాణ వీణ/ఓయూ:** ఆర్ట్స్ కాలెజ్ ఆవరణంలో టీ ఎస్ పీ పోస్టర్ ఆవిష్కరణ చేసిన సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు బారి అశోక్ యాదవ్ మాట్లాడుతూ మార్చి ఆరవ తేదిన ఓయూ వేదికగ జరగబోయే తెలంగాణ స్టూడెంట్ పరిషత్ ఆవిర్భావ సభను విజయవంతం చెయ్యాలని కోరారు.రాష్ట్రంలో విద్యార్థుల సమస్యలు పుట్టల్లా పేరుకుపోయినా గత రాష్ట్ర ప్రభుత్వం ఏనాడూ పట్టించుకోలేదన్నారు,విద్యార్థులను విస్మరించి గత ప్రభుత్వం పరిణామాలను చవిచూసిందన్నారు, ప్రస్తుత ప్రభుత్వం వాటిని ద్రుష్టిలో పెట్టుకోని ఇప్పటికి ఉన్న అన్ని విద్యార్థి సమస్యలను పరిష్కరించేల ఒత్తిడి తెస్తామన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్డే గణేష్, రాష్ట్ర అధికార ప్రతినిధి వెంపటి సురేష్,ఓయు ఇంచార్జీ నూకల మధు,కేశబోయిన మురళి,బెబ్బిలి మహేష్,భీరవెల్లి తరుణ్ రెడ్డి,దండెంపల్లి మహేష్, గణేష్, రఫీ, నగేష్, నరేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## అనర్హులకు ప్రధాని మత్స్యసంపద యోజన రుణాలు

### - ఆగ్రహిస్తున్న మత్స్యకారులు ... తహశిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా



**తెలంగాణ వీణ/పోలవరం:** ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద అర్హత లేని వారికి 23 లక్షల రూపాయల రుణాలు ఇచ్చిన మత్స్య శాఖ అధికారుల తీరుపై విచారణ జరపాలని పోలవరం గోదావరి ఫిషర్మెన్ బోట్ మాన్ మత్స్యకార సొసైటీ సభ్యులు డిమాండ్ చేశారు. స్థానిక మండల తహశిల్దార్ కార్యాలయం వద్ద సొసైటీ సభ్యులు సోమవారం పెద్ద ఎత్తున చేరుకుని ధర్నా చేశారు. మత్స్యశాఖ అధికారుల అవినీతి అక్రమాలను నిరసిస్తూ నినాదాలు చేశారు. వివరాల్లోకి వెళ్తే ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. దీనికింద నాలుగు చక్రాల వాహనాల కొనుగోలుకు రుణాలు అర్హులయిన మత్స్యకారులకు, మత్స్యకార సొసైటీ సభ్యులకు మంజూరు చేయాల్సి వుంది. ఈ నాలుగు చక్రాల వాహనాన్ని చేపల రవాణాకు వినియోగించుకోవాల్సి వుంటుంది. అయితే మత్స్యశాఖ అధికారులు దీనికి విరుద్ధంగా మత్స్యకారులతో సంబంధంలేని అర్హత లేని వారికి 23 లక్షల రూపాయల రుణాన్ని మంజూరు చేశారు.మత్స్య శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి మత్స్య యోజన పథకంలో చేపల రవాణాకు వినియోగించడం కోసం 23 లక్షల రూపాయల నిధులతో 40 శాతం సబ్సిడితో నాలుగు చక్రాల వాహనాన్ని అగ్రకుల సామాజిక వర్గానికి చెందిన, మత్స్య కారులకు సంబంధంలేని ఒక వ్యక్తికి మంజూరు చేశారని సొసైటీ సభ్యులు ఆరోపించారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం- 2021-22 లో సొసైటీ నుండి 25 మంది వరకు వాహనాలకు దరఖాస్తు చేసుకున్నామన్నారు. ఈ పథకంలో నాలుగు చక్రాల వాహనంలకు దరఖాస్తులు చేసుకోకూడదని మత్స్యశాఖ అధికారులు నమ్మబలికారు .కేవలం ఎస్.సి.,ఎస్.టిలకు మాత్రమే నాలుగు చక్రాల వాహనాలకు ఈ పథకం వర్తిస్తుందని చెప్పారు. అయితే మత్స్యశాఖ అధికారులు ధనాపేక్షతో, స్వలాభం కోసం నిబంధనలను తుంగలో తొక్కి అనర్హుడికి వాహనాన్ని మంజూరు చేసారని ఆరోపించారు.తమకు డ్రైవింగ్ లైసెన్సు, ఫిషర్ మెన్ లైసెన్స్ తదితర నిభందనలు అంటూ రుణాల దరఖాస్తులను తిరస్కరిస్తున్నారని ఆరోపించారు. అన్ని ధ్రువీకరణ పత్రాలు పెట్టినా రుణాలు మంజూరు చేయ్యడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. తమకు చేపల రవాణా వాహనాన్ని మంజూరు చేస్తే పది కుటుంబాలు బ్రతికేవన్నారు. 23 లక్షల రూపాయల నిధుల విషయంలో రుణం పొందిన వారిపై రుణం మంజూరు చేసిన వారిపై మత్స్యశాఖ అధికారులపై సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో గోదావరి బోట్ మెన్ అండ్ ఫిషర్ మాన్ సొసైటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంటింటికి పల్స్ పోలియో చుక్కలు వేసినా అంగన్వాడి టీచర్లు,ఆశా వర్కర్లు



**తెలంగాణ వీణ/జగదిరిగుట్ట:** కుత్బుల్లాపూర్ లోని లెనిన్ నగర్‌లో ఇవాళ అంగన్వాడి టీచర్లు ఇంటింటికి తిరిగి రెండో రోజు భాగంగా పల్స్ పోలియో చుక్కలు వేశారు ఈ కార్యక్రమంలో ముద్దా నగరు వన్ అంగన్వాడి టీచర్ భాగ్యలక్ష్మి, ఆశ వర్కర్లు రత్నమ్మ, ఇతర ఇతరులు పాల్గొన్నారు ఐదేళ్ల లోపల ఉన్న బాలలకు పిల్లలకి పళ్ళు చెక్కలు వేయాలని ప్రతి తల్లిదండ్రులకు తెలియజేయప చేశారు.

## ఘట్కేసర్ ప్రజల కల నెరవేరింది: ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి



**తెలంగాణ వీణ/ఉప్పల్:** ఘట్కేసర్ ప్రజల ఎన్నో రోజుల కల ఘట్కేసర్‌కు ఎంఎంటిఎస్ రైలు సర్వీస్ ను ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని రైల్వే స్టేషన్‌లో మంగళవారం అనగా 5-3-2024 రోజున లిదేశ ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్ గా ప్రారంభిస్తున్నారు మేడ్చల్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి పాల్గొంటున్నారు కావున పత్రికా మరియు మీడియా సోదరులు అమూల్యమైన సమయాన్ని కేటాయించి కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా మనవి.

## నేడు తెలంగాణ స్టేట్ యూనివర్సిటీలలో టీయంసీ దిష్టిబొమ్మ దహనం జీవన్ ఏబీవిపీ

**తెలంగాణ వీణ/ఓయూ:** స్టేట్ ఆల్ యూనివర్సిటీస్ కన్వీనర్ జీవన్ మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని సందేశ్ఖాళీ ఘటనలోనీ నిందుతులని ఉరితీయాలని డిమాండ్ చేస్తూ రేపు రాష్ట్రవ్యాప్తంగా అన్ని యూనివర్సిటీ కేంద్రాలలో టీయంసి దిష్టిబొమ్మ దహనం కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు.




## పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా సూచించడం అయినది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లైమ్ లతో తెలంగాణ వీణ సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ ల ద్వారా /ఇతరత్రా నమ్మించబడిన / క్లెయిమ్స్ కు చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటన దారులతో జరపబడిన లావాదేవీలకు తెలంగాణ వీణ సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

క్లాసిఫైడ్స్ ప్రకటనల కొరకు
ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు
9052522626, 9052522727

# బిజెపి కొత్తగూడెం పట్టణ అధ్యక్షులుగా గొడుగు శ్రీధర్



**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** భారతీయ జనతా పార్టీ కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడిగా గొడుగు శ్రీధర్ యాదవ్ ను బిజెపి జిల్లా అధ్యక్షులు కె.వి.రంగా కిరణ్ నియమించారు. ఈ మేరకు సోమవారం ఆయనకు నియామక పత్రాన్ని అందించడం జరిగింది. అధ్యక్షుడు గొడుగు శ్రీధర్ యాదవ్ మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులు తనపై నమ్మకంతో బాధ్యతను అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూనే ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని రాబోయే ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ గెలుపే లక్ష్యంగా జిల్లా అధ్యక్షుడు కే.వి.రంగా కిరణ్ సూచన మేరకు పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పట్టణ ప్రధాన కార్యదర్శి చింతలచెరువు శ్రీను, మైనార్టీ మోర్చా అధ్యక్షుడు శ్రీను యాదగిరి, సాగర్, లెనిన్, భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకులు




**తెలంగాణ వీణ/ఉప్పల్ :** ఉప్పల్ డివిజన్లోని మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన పార్లమెంటరీ సమీక్ష సమావేశంలో మంత్రి మల్కాజ్గిరి పార్లమెంటు ఇన్చార్జ్ తుమ్మల నాగేశ్వర్ రావు ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో... జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి గరిక సుధాకర్ సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి.. బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఇషాద్ ఖాన్... మహేష్ స్వరలత ముస్లిం మైనార్టీ నాయకులు దాదాపు 150 మంది కి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు, త్వరలో ఉప్పల్ నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి లోకి భారీగా చేరికలు ఉంటాయి అని గరిక సుధాకర్ అన్నారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు.. సీనియర్ నాయకులు డివిజన్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కలెక్టర్‌కు భేషరతుగా క్షమాపణ చెప్పాలి

**- వరంగల్ తహసీల్దార్ ఎం.డి ఇక్బాల్ డిమాండ్**

**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్యపై దేశాయిపేట చిన్నవడ్డేపల్లి ప్రాంతానికి చెందిన జన్ను నూతన్ బాబు ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్లో చేసిన ఫిర్యాదును తక్షణమే వెనక్కి తీసుకొని, భేషరతుగా క్షమాపణ చెప్పాలని వరంగల్ తహసీల్దార్ జన్ను నూతన్ బాబును డిమాఒడ్ చేశారు సర్వే నెంబర్ 302లో నెలకొన్న సమస్య పూర్తిగా సివిల్ అంశం అని, ఏదైనా తనకు ఇబ్బంది ఉంటే కోర్టులో తేల్చుకోలని సూచించారు ఏ సంబంధం లేని జిల్లా కలెక్టర్‌పై తప్పుడు ఫిర్యాదు చేయడాన్ని పూర్తిగా ఖండిస్తు న్నామని ఆయన అన్నారు నూతన్ బాబుకు రెవిన్యూ పరంగా ఏమైనా సందేహాలు సమస్యలు ఉంటే వరంగల్ తహసీల్దార్ కార్యాలయంలో తనను కలిసి ఫిర్యాదు చేయొచ్చని పేర్కొన్నారు తక్షణమే కలెక్టర్ పై చేసిన ఫిర్యాదును వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని వరంగల్ తహసీల్దార్ ఎం.డి ఇక్బాల్ డిమాండ్ చేశారు.




# నిద్రావస్థలో ఎక్సైజ్ అధికారులు

**- మద్యం సిండికేట్ దందాపై ఎమ్మెల్యే ఎందుకు స్పందించడం లేదు**

**- బీఎస్పీ పార్లమెంట్ ఇంచార్జ్ యెర్రా కామేష్**



**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**మద్యం సిండికేట్ పై ఎక్సైజ్ అధికారులు నిద్రావస్థలో ఉన్నారని నియోజకవర్గంలో నిబంధనలకు విరుద్ధంగా మద్యం సిండికేట్ దందా నడుస్తున్న ఎమ్మెల్యే ఎందుకు స్పందించడం లేదని బహుజన్ సమాజ్ పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ యెర్రా కామేష్ సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ప్రశ్నించారు. కొత్తగూడెం ఎక్సైజ్ అధికారులు వ్యవహరిస్తున్న తీరు పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. నియోజకవర్గంలో యదేచ్చగా మద్యం సిండికేట్ దందా నడుస్తున్నా ఎక్సైజ్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. అందుకు ఉదాహరణ ఇటీవల జరిగిన టాస్క్ ఫోర్స్ వారు పాల్వంచలో దాడులు నిర్వహించి పాల్వంచ లో వైన్ షాప్ నిర్వాహకుడికి 5లక్షలు జరిమానా విధించడం అదేవిదంగా ఖమ్మం నుండి స్క్వాడ్ వారు వచ్చి రామవరంలోని షాప్ నెంబర్-11 బుచ్చిరాజం వైన్ షాప్ లో దాడులు నిర్వహించి షాప్ సీజ్ చేశారంటే కొత్తగూడెం అధికారుల మామూళ్ల మత్తు ఏస్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చని అన్నారు. అంతేకాకుండా ఎక్కడబడితే అక్కడ మద్యం బెల్ట్ షాపులు నడుస్తున్నాయని వీటిని సైతం నిర్మూలించి అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు. మద్యం సిండికేట్ మాఫియాపై సంబంధిత అధికారులు మరింత ఉక్కు పాదం మోపాలని ఎర్ర కామేష్ సూచించారు.

# 30 టన్నుల పిడిఎస్ బియ్యం పట్టివేత

**- అక్రమంగా పిడిఎస్ బియ్యం కొన్నా, అమ్మిన చట్ట ప్రకారం నేరం - ఈ విధంగా చేసిన వారిపై కఠిన చర్యలు - క్రిమినల్ కేసులు - బైండోవర్ చేయడం జరుగుతుంది: డిఎస్ఓ హెచ్చరిక**




**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ఏలూరు:** అక్రమంగా పిడిఎస్ బియ్యం కొన్నా, అమ్మిన అమ్మినవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా పౌర సరఫరాల అధికారి ఆర్ సత్యనారాయణ రాజు హెచ్చరించారు. సోమవారం చాట్రాయి మండలం డి పోలవరం గ్రామంలో అక్రమంగా రవాణా జరుగుతున్నదని విశ్వసనీయ సమాచారం మేరకు జిల్లా పౌరసరఫరాల అధికారి ఆర్ సత్యనారాయణ రాజు తమ సిబ్బందితో దాడి చేసి 30 టన్నుల పిడిఎస్ రైస్ ను స్వాధీనం చేసుకుని, లారీ యజమాని, డ్రైవర్ పై కేసులు నమోదు చేశారు డి పోలవరం నగరు శివారు ప్రాంతంలో తనిఖీలు నిర్వహించి , అనుమానాస్పదంగా ఉన్న %ూ 05 ఖజ% 2829 , అశోక్ లేలాండ్ లారీని బియ్యం లోడుతో ఉండుట గమనించి వెంటనే సదరు డ్రైవర్ చిలక రవికుమార్ ను బియ్యం నకు సంబంధించిన బిల్లులు , అనుమతి పత్రములను చూపించమని కోరగా సదరు వ్యక్తి ఏ విధమైన బిల్లులను చూపించక పోవుటచే లారీలో ఉన్న బియ్యం స్టాకు లను పరిశీలించగా 30 టన్నులు కలిగి ఉన్న పని , వీటిపై విచారణ చేయగా సదరు బియ్యం కార్డుదారుల దగ్గర నుండి తక్కువ ధరకు కొనుగోలు చేసి తిరిగి బ్లాక్ మార్కెట్ నకు తరలిస్తున్నట్లు తెలియజేశాడన్నారు. ఈ విషయంపై విచారణ చేయగా కృష్ణ శివద్వీప్ మరియు పెద్దిరెడ్డి రామచంద్రరావు వారు రాత్రి %ూణూ% బియ్యం కార్డుదారుల వద్ద నుండి కొను గోలు చేసి తిరిగి బ్లాక్ మార్కెట్లో అమ్ముటకు మా లారీని రవాణా చేయుటకు ఒప్పందం కుదుర్చుకున్నామని విచారణలో తెలియజేసాడని, . నిత్యవసర వస్తువుల చట్టం 1955 మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజా పంపిణీ వ్యవస్థ, 2018 చట్టం ప్రకారం సదరు 30 టన్నుల %ూణూ% బియ్యం అక్రమంగా రవాణా చేయుచున్న కృష్ణ శివదీప్, పెద్దిరెడ్డి రామచందర్రావు, డ్రైవర్ చిలక రవికుమార్ లపై 6%ూ% కేసు నమోదు చేయడం జరిగిందని, క్రిమినల్ చర్యలు తీసుకోబడుతుందని జిల్లా పౌర సరఫరా అధికారి సత్యనారాయణ రాజు తెలిపారు.

# 8న మెట్రో రెండోదశ పనులకు శంకుస్థాపన

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** 8న హైదరాబాద్ మెట్రో రెండో దశ పనులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. ఎంజీబీఎస్-ఫలక్‌నుమా మార్గం పనులను ప్రారంభించనున్నారు. 5.5 కిలోమీటర్లు మెట్రో నిర్మించాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ మెట్రో మూడు కారిడార్లలో కలిసి 69 కిలోమీటర్ల మేర అందుబాటులో ఉన్నది. మియాపూర్-ఎల్బీ నగర్, జేబీఎస్-ఎంజీబీఎస్, నాగోల్ -రాయదుర్గం వరకు మెట్రో మార్గం ఉన్నది.రెండో దశలో జేబీఎస్ నుంచి ఎంజీబీఎస్ వరకున్న రెండో కారిడార్‌ను ఫేజ్%--%1లో ప్రతిపాదించిన ఫలక్‌నుమా వరకు పొడిగించగా.. అక్కడి నుంచి చాంద్రాయణగుట్ట క్రాస్‌రోడ్స్ వరకు మొత్తంగా 7 కిలోమీటర్ల పొడిగించాలని కొత్త రూట్‌మ్యాప్‌లో ప్రతిపాదించారు. 4వ కారిడార్‌లో నాగోల్ మెట్రో నుంచి ఎల్‌బీనగర్ నుంచి మెట్రో వరకు.. అక్కడి నుంచి చాంద్రాయణగుట్ట క్రాస్ రోడ్డు, మైలార్‌దేవ్ పల్లి, పీ7 రోడ్డు నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వరకు 29 కిలోమీటర్లు.. మైలార్‌దేవ్ పల్లి నుంచి ఆరాంఘర్ మీదుగా రాజేంద్రనగర్‌లో ప్రతిపాదించిన హైకోర్టు వరకు నాలుగు కిలోమీటర్లు ఉంటుంది.ఇక 5వ కారిడార్‌లో రాయదుర్గం నుంచి బయో డైవర్సిటీ జంక్షన్, నానక్ రామ్ గూడ జంక్షన్, విప్రో జంక్షన్, అమెరికన్ కాన్సులేట్ వరకు 8 కిలోమీటర్లు విస్తరించాలని ప్రతిపాదించారు. 6వ కారిడార్‌లో మియాపూర్ నుంచి బీహెచ్‌ఈఎల్ మీదుగా పటాన్‌చెరు వరకు 14 కిలోమీటర్లు.. 7వ కారిడార్‌లో ఎల్‌బీనగర్ నుంచి వనస్థలిపురం, హయత్ నగర్ వరకు ఎనిమిది కిలోమీటర్లు విస్తరించాలని ప్రతిపాదించగా.. ప్రభుత్వం ఆమోదం తెలిపింది.



# అక్రమంగా చేపలు పెంపకం..

**- పోలీసులకు ఫిర్యాదు చేసిన మధుఖాన్ కంపెనీ ప్రతినిధి**




**తెలంగాణ వీణ/భీమడోలు:** మా పొలములో మాకు తెలియకుండా.. అక్రమంగా చేపలు సాగు నిర్వహిస్తూ.. నాపై దౌర్జన్యంగా అన్నం రెడ్డి నాగరాజు అను వ్యక్తి వ్యవహరిస్తున్నాడని సోమవారం సాయంత్రం భీమడోలు పోలిస్ స్టేషన్ లో, తాశీల్ధార్ కార్యాలయంలో ఫిర్యాదు చేయడం జరిగిందని మధుఖాన్ కంపెనీ ప్రతినిధి నామా సుభాష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. గత 20 సంవత్సరాల నుండి మధుఖాన్ కంపెనీలో గుమాస్తాగా పని చేస్తున్నానని, కంపెనీ కి సంబంధించినటువంటి భీమడోలు మండలం అంబర్ పేట పంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 452/2, 452/3 లలో సుమారు 8.76 ఏకరాల భూమి కలదని దాని బాగోగులు తననే చూడవలసినది గా కంపెనీ వారు నియమించడం జరిగిందన్నారు. అయితే నేను గత నాలుగు సంవత్సరాలుగా ప్రతి నెలా, 15 రోజులకు ఒకసారి ఇక్కడకు వచ్చి పొలానికి సంబంధించిన బాగోగులు చూస్తుంటానని తెలిపారు. అందులో భాగంగా ఈ మధ్య కాలంలో రావడం జరిగిందని, వచ్చి చూడగా సుమారు 50 సెంట్లు లో కంకర దిబ్బను జెసిబి సహాయంతో వాహనాలతో తరలించడం జరిగిందని తెలిసిందన్నారు. అంతేకాక మాకు సంబంధించిన పొలములో అన్నం రెడ్డి నాగరాజు దొంగతనంగా నీళ్ళు పెట్టి చేపలు పెంపకం చేస్తున్నాడని తెలిసిందన్నారు. చేపలు మేతగా కోళ్ళు వ్యర్థాలు, కోళ్ళు పెంట, కోళ్ళు ఎరువులు వేయడంతో దుర్వాసన వెదజల్లుతుందని స్థానికులు మాకు ఫిర్యాదు చేయడంతో అసలు విషయం బయటపడిందని తెలిపారు. ఈ విషయాన్ని అన్నం రెడ్డి నాగరాజును ప్రశ్నించగా దౌర్జన్యంగా మాట్లాడాడని, నీ చేతనైనది చేసుకోమని ఎదురు తిరిగాడు. దినితో చేసేది లేక స్థానికుల సహాయంతో ఈ రోజు అనగా సోమవారం సాయంత్రం పోలిసులకు, తాశీల్ధార్ వారికి ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. మాయందు దయ ఉంచి అక్రమంగా దౌర్జన్యంగా వ్యవహరిస్తున్న అన్నం రెడ్డి నాగరాజుపై చర్యలు తీసుకోవాలని పత్రిక ద్వారా అధికారులను కోరారు.

# నాలాల అభివృద్ధికి నిధులు కేటాయించండి : ఎమ్మెల్యే మాధవరం




**తెలంగాణ వీణ/కేపీహెచ్‌బీ కాలనీ :** రానున్న వర్షాకాలంలో ముంపు సమస్యలను నివారించే దిశగా నాలాల అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు. సోమవారం జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్‌ను కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్పొరేటర్లతో కలిసి వినతిపత్రాన్ని అందించి.. నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలను వివరించి నిధులు కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కూకట్‌పల్లి నియోజకవర్గంలో ముంపు సమస్యలను పరిష్కరించే దిశగా ఇప్పటికే నాలాల అభివృద్ధి పనులు చేపట్టామని.. వాటిని పూర్తి చేసేందుకు తగిన నిధులను కేటాయించాలన్నారు. అలాగే కాలనీలు, బస్తీలలోని నాలాలను అభివృద్ధి చేసేందుకు చొరవ చూపాలన్నారు. నియోజకవర్గం పరిధిలో పెండింగ్‌లో ఉన్న శ్మశానవాటికలు, పార్కుల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కోరారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రణాళికాబద్ధంగా పనులు చేయాలని లేకుంటే ముంపు సమస్యలు ప్రజలు ఇబ్బందులు పడే అవకాశముందని తెలిపారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్, కార్పొరేటర్లు ముద్దం నర్సింహయాదవ్, ఆవుల రవీందర్‌రెడ్డి, పండాల సతీశ్‌గౌడ్, సబీహాబేగం, పగుడాల శిరీషాబాబూరావు, మహేశ్వరి, మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్‌కుమార్, పగుడాల బాబూరావు తదితరులు ఉన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేస్తాం : మంత్రి పొన్నం



**తెలంగాణ వీణ/హైదరాబాద్ :** మాతా, శిశు సంరక్షణ కోసం పనిచేస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేస్తామని బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం బన్సీలాల్‌పేట్ డివిజన్‌లో న్యూ బోయిగూడ గొల్ల కొమరయ్య కాలనీలో నిర్మించిన నూతన అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గర్భిణిలు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం అందించడంతో పాటు పూర్వ ప్రాథమిక విద్యను అందిస్తున్న అంగన్‌వాడీల సేవలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు ఎం.అనిల్‌కుమార్ యాదవ్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతారెడ్డి, బన్సీలాల్‌పేట్ కార్పొరేటర్ కే.హేమలత, జిల్లా సంక్షేమ అధికారి అక్కేశ్వర రావు, సీడీపీఓ సునంద, సూపర్‌వైజర్ హరిప్రియ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సీఆర్పీఎస్ నూతన సంవత్సర డైరీని అధ్యక్షుడు సుదర్శన్‌బాబు మంత్రి ప్రభాకర్‌కు అందజేశారు.

## ఎన్‌సీఏలో రాహుల్.. ఐపీఎల్ టైంకి ఫిట్‌నెస్ సాధిస్తాడా..?



భారత స్టార్ ఓపెనర్ కేఎల్ రాహుల్ త్వరలోనే పునరాగమనం చేయనున్నాడు. తొడ కండరాల గాయం కారణంగా ఇంగ్లండ్ సిరీస్‌కు దూరమైన రాహుల్ లండన్‌లో ట్రీట్మెంట్ తీసుకున్నాడు. అక్కడి నుంచి ఆదివారం భారత్ వచ్చేశాడు. బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీలో ఈ స్టార్ బ్యాటర్ పునరావసం పొందనున్నాడు. ఐపీఎల్ 17 సీజన్ వరకు అతడు ఫిట్‌నెస్ సాధించే చాన్స్ ఉందని సమాచారం. 'లండన్‌లో రాహుల్ నిపుణులైన వైద్యులతో చికిత్స చేయించుకున్నాడు. అతడు మార్చి 3వ తేదీన భారత్‌కు వచ్చాడు. బీసీసీఐ ఆధ్వర్యంలోని నేషనల్ క్రికెట్ అకాడమీలో రాహుల్ రిహాబిలిటేషన్‌లో ఉండనున్నాడు. ఎన్‌సీఏ అతడికి ఫిట్‌నెస్ సరిఫికెట్ ఇచ్చే అవకాశముంది' అని బీసీసీఐ వర్గాలు తెలిపాయి.

# యూపీ వారియర్స్‌పై బెంగళూరు 23 పరుగులతో విజయం



మహిళల ప్రీమియర్ లీగ్ -2024 టోర్నీలో సోమవారం జరిగిన మ్యాచ్‌లో యూపీ వారియర్స్ జట్టుపై రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) 23 పరుగుల తేడాతో విజయం సాధించింది. రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టు నిర్దేశించిన 199 పరుగుల విజయ లక్ష్యాన్ని ఛేధించడంలో యూపీ వారియర్స్ జట్టు చేతులెత్తేసింది. యూపీ వారియర్స్ కెప్టెన్ హల్యేసా హీలే ఓపెనర్ గా 55 పరుగులు, దీప్తీ శర్మ 33, పూనం ఖేమ్నార్ 31 పరుగులతో పర్వాలేదనిపించినా మిగతా వారెవ్వరూ క్రీజులో నిలకడగా నిలబడలేకపోయారు. నిర్దేశిత 20 ఓవర్లలో ఎనిమిది వికెట్లు కోల్పోయి 175 పరుగులు చేశారు. ఆర్సీబీ బౌలర్లలో సోఫీ డివైన్, సోఫీ మోలిన్యూయెక్స్, జార్జియా వార్ హామ్, ఆశా శోభన రెండేసి వికెట్లు తీశారు.తొలుత బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ జట్టు నిర్దేశిత 20 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 198 పరుగులు చేసింది. సబ్బినేని మేఘనతో కలిసి ఓపెనింగ్‌కు వచ్చిన స్మృతి మందాన ధాటిగా బ్యాటింగ్ చేశారు. సబ్బినేని మేఘన 28 పరుగులకే పెవిలియన్ దారి పట్టినా, వన్ డౌన్ బ్యాటర్ ఎల్లిసే పెర్రీతో కలిసి మందాన దూకుడుగా బ్యాటింగ్ చేశారు. మందాన 80, పెర్రీ 58 పరుగులు చేశారు. రిషా ఘోష్ 21 పరుగులు, సోఫీ డివైన్ రెండు పరుగులతో నాటౌట్ గా నిలిచారు. యూపీ వారియర్స్ బౌలర్లలో అంజలీ శార్వాణి, దీప్తి శర్మ, సోఫీ ఎస్సెల్ స్టోన్ ఒక్కో వికెట్ తీసుకున్నారు.

## మర్క్‌రమ్‌పై వేటు.. సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్‌గా కమిన్స్



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 17వ సీజన్‌లో మాజీ చాంపియన్ సన్‌రైజర్స్ హైదరాబాద్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈసారి టైటిల్‌పై కన్నేసిన హైదరాబాద్ ఎడెన్ మర్క్‌రమ్‌పై వేటు వేసింది. అందరూ ఊహించినట్టుగానే ప్యాట్ కమిన్స్‌ను కెప్టెన్ చేసింది. ఆస్ట్రేలియాకు రెండు ఐసీసీ ట్రోఫీలు కట్టబెట్టిన కమిన్స్‌కు పగ్గాలు అప్పగిస్తున్నట్టు సోమవారం ఎస్ఆర్‌హెచ్ ప్రకటించింది. ఎక్స్ ఖాతాలో పోస్ట్ పెట్టింది. 17వ సీజన్‌లో హైదరాబాద్‌తో పాటు పలు జట్లు కొత్త సారథులను నియమించాయి. శుభ్‌మన్ గిల్ గుజరాత్ టైటాన్స్ జట్టుకు, హార్దిక్ పాండ్యా ముంబై ఇండియన్స్ కెప్టెన్‌లుగా ఎంపికైన విషయం తెలిసిందే.

## ఈ రోజుతో రెండేండ్లు డాడీ.. ఎప్పటికీ నిన్ను ప్రేమిస్తూనే ఉంటా



షేన్ వార్న్.. ఈ పేరు వినగానే ప్రపంచ క్రికెట్‌లోని మేటి బ్యాటర్లు సైతం వణికిపోతారు. తన అంతుచిక్కని బౌలింగ్‌తో రికార్డులు బద్ధలు కొట్టిన వార్న్ అనతికాలంలోనే గొప్ప స్పిన్నర్‌గా పేరొందాడు. ఆస్ట్రేలియా జట్టును పలుమార్లు ఒంటిచేత్తో గెలిపించిన ఈ స్పిన్ దిగ్గజం కన్నుమూసి ఈ రోజు(మార్చి 4)తో రెండేండ్లు కావొస్తోంది. ఈ లెజెండరీ బౌలర్ వర్ధంతి సందర్భంగా అతడి కూతురు బ్రూకీ ఎమోషనల్ పోస్ట్ పెట్టింది. అందులో తండ్రితో తన అనుబంధాన్ని, చిన్నప్పటి రోజులను ఆమె గుర్తుచేసుకుంది. 'ఈ రోజుతో రెండు సంవత్సరాలు డాడీ. నువ్వు లేకుండా చాలా ఆలస్యంగా, చాలా వేగంగా గడిచిన రెండు ఏండ్లు ఇవి. ఇప్పటికీ నువ్వు మాతోనే ఉన్నావనే ఫీలింగ్ ఉంది. టీవీలో వచ్చే పీకీ బ్లౌండర్స్ క్రైమ్ డ్రామా కొత్త సీరీస్ గురించి కబుర్లు చెప్పుతున్నట్టే అనిపిస్తోంది. కానీ, నువ్వు లేకుండా జీవితం చప్పగా తోస్తోంది.

## హైదరాబాద్‌కు ఆస్ట్రేలియా కెప్టెన్లతో విడదీయలేని అనుబంధం.. కమిన్స్ ఆ మ్యాజిక్ రిపీట్ చేస్తాడా..?

రాబోయే ఐపీఎల్ సీజన్‌కు గాను సన్ రైజర్స్ హైదరాబాద్.. కొత్త కెప్టెన్‌ను ప్రకటించింది. ఇటీవలే ముగిసిన ఐపీఎల్ వేలంలో ఏకంగా రూ. 20.50 కోట్లు పెట్టి కొనుగోలు చేసిన పాట్ కమిన్స్‌ను సారథిగా నియమించింది. దక్షిణాఫ్రికాలో సన్ రైజర్స్ అనుబంధ ఫ్రాంచైజీ సన్ రైజర్స్ ఈస్టన్ కేప్‌కు బ్యాక్ టు బ్యాక్ ట్రోఫీలను అందించిన మార్క్‌రమ్‌ను ఐపీఎల్‌లో సారథిగా తప్పించి కమిన్స్‌కు పగ్గాలు అప్పగించింది. కమిన్స్ సన్‌రైజర్స్‌కు సారథిగా నియమితుడవడంతో హైదరాబాద్ ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఆస్ట్రేలియా కెప్టెన్లతో హైదరాబాద్ ఫ్రాంచైజీకి విడదీయరాని అనుబంధం ఉంది. ఐపీఎల్‌లో ఇంతవరకు హైదరాబాద్‌కు రెండు సార్లు ట్రోఫీని (ఒకసారి డెక్కన్ ఛార్జర్స్, మరోసారి సన్ రైజర్స్) అందించింది ఆసీస్ ఆటగాళ్లే..ఐపీఎల్ ప్రారంభమైన కొత్తలో ఈ లీగ్‌లో భాగమైన డెక్కన్ ఛార్జర్స్‌కు సారథిగా ఆస్ట్రేలియా సారథి ఆడమ్ గిల్‌క్రిస్ట్ ఉండగా.. 2009లో హైదరాబాద్ ట్రోఫీని నెగ్గింది. ప్రస్తుతం టీమిండియా సారథి రోహిత్ శర్మ అప్పుడు డెక్కన్ ఛార్జర్స్ టీమ్ మెంబర్. ఆ సీజన్ తర్వాత హైదరాబాద్ అభిమానులు ఐపీఎల్ ట్రోఫీ కోసం ఏడేండ్లు వేచి చూడాల్సి వచ్చింది.ఏడేండ్ల ఎదురుచూపులకు మరో ఆస్ట్రేలియా ఆటగాడు డేవిడ్ వార్నర్ తెరదించాడు. 2016లో సన్ రైజర్స్ హైదరాబాద్ (డెక్కన్ ఛార్జర్స్ అప్పటికే ఈ లీగ్ నుంచి వైదొలిగింది) కు సారథిగా నియమితుడైన వార్నర్ భాయ్.. ఆ ఏడాది ఐపీఎల్ ట్రోఫీపై భాగ్యనగరం పేరును సువర్ణాక్షరాలతో లిఖించాడు. వార్నర్ అయితే హైదరాబాద్ అభిమానుల ఆరాధ్య ఆటగాడు అయ్యాడు. వార్నర్‌ను ఇక్కడి ఫ్యాన్స్ అంతా వార్నర్ భాయ్ అని ప్రేమగా పిలిచేవారు. అతడు కూడా అంతే ప్రేమ చూపించేవాడు.



## సెమీస్‌లో చేతులెత్తేసిన తమిళనాడు.. 48వ సారి ఫైనల్ చేరిన ముంబై



దేశవాళీలో అత్యంత ప్రతిష్టాత్మకమైన రంజీ ట్రోఫీలో ముంబై మరోసారి ఛాంపియన్ ఆటతో ఫైనల్‌కు దూసుకొచ్చింది. లీగ్ స్టేజ్‌తో పాటు క్వార్టర్స్‌లో నిలకడగా ఆడిన తమిళనాడు సెమీస్‌లోనే నిష్క్రమించింది. మూడు రోజుల్లోనే ముగిసిన ఈ మ్యాచ్‌లో తమిళనాడును బ్యాటింగ్ నిండా ముంచింది. తొలి ఇన్నింగ్స్‌లో 146 పరుగులకే ఆలౌట్ అయిన సాయికిషోర్ నేతృత్వంలోని తమిళనాడు.. ముంబైకి ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 378 రన్స్ సమర్పించింది. దీంతో ఆ జట్టు 232 పరుగుల లోటుతో సెకండ్ ఇన్నింగ్స్ ఆరంభించింది. ఈ క్రమంలో తమిళనాడు.. 162 పరుగులకే చిత్తై 70 పరుగుల తేడాతో ఓటమి మూటగట్టుకుంది.ఆట రెండో రోజు ముంబై ఆల్‌రౌండర్ శార్దూల్ ఠాకూర్ సెంచరీ (109)కి తోడు తనుష్ కొటియాన్ (89) రాణించడంతో ముంబై 378 పరుగులకు ఆలౌట్ అయింది. అనంతరం రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన తమిళనాడును శార్దూల్, అవస్తి, ములాని ఆటాడుకున్నారు. మూడో ఓవర్లోనే తమిళ ఓపెనర్ జగదీషన్‌ను ఠాకూర్ డకౌట్ చేశాడు. తన మరుసటి ఓవర్లో ఠాకూర్.. సాయి సుదర్శన్ (5) ను పెవిలియన్‌కు పంపాడు.

## మెస్సీ ఫ్రీ-కిక్ తగిలి గుక్కపెట్టి ఏడ్చిన చిన్నారి..



వరల్డ్ కప్ హీరో లియోనల్ మెస్సీ మళ్లీ స్టేడియంలో అభిమానులను అలరిస్తున్నాడు. హాకాంగ్‌తో మ్యాచ్‌కు దూరమైన ఈ స్టార్ ఫుట్‌బాలర్ ఒర్లాండో సిటీతో జరిగిన మ్యాచ్‌లో బరిలోకి దిగాడు. ఆదివారం రాత్రి ఫోర్ట్ లాడెర్‌డేల్ స్టేడియంలో మెస్సీ సారథ్యంలోని ఇంటర్ మియామి 5-0తో గెలుపొందింది. అయితే.. ఈ మ్యాచ్ రెండో అర్ధభాగంలో మెస్సీ కొట్టిన ఫ్రీ కిక్ స్టేడియంలోకి దూసుకెళ్లింది.గోల్ పోస్ట్ మీదుగా వెళ్లి కుర్చీ కూర్చున్న చిన్నారి ముఖానికి తాకింది. దాంతో, అప్పటిదాకా కేరింతలు కొడుతున్న ఆ పాప ఒక్కసారిగా గుక్కపెట్టి ఏడ్చేసింది. ఆమె తల్లిదండ్రులు ఆ పాపను ఓదార్చేందుకు నానా తిప్పలు పడ్డారనుకో.


## ఐపీఎల్ అంటే బాలీవుడ్, గ్లామర్ కాదు.. అదొక సీరియస్ క్రికెట్

భారత జట్టు మాజీ ఓపెనర్ గౌతం గంభీర్ మరోసారి సంచలన కామెంట్స్‌తో వార్తల్లో నిలిచాడు. 17వ సీజన్‌కు ముందు కోల్‌కతా నైట్ రైడర్స్ మెంటార్‌గా బాధ్యతలు చేపట్టిన గౌతీ.. ఐపీఎల్ అంటే బాలీవుడ్, గ్రామర్ కాదని అన్నాడు. తాజాగా స్టార్ స్పోర్ట్స్‌తో మాట్లాడుతూ.. 'ఐపీఎల్ అనేది సీరియస్ క్రికెట్. ఈ విషయం నేను మొదటి రోజునే చెప్పాను. ఈ లీగ్ అంటే బాలీవుడ్, గ్లామర్ కాదు. ఐపీఎల్ అంటే అత్యంత పోటీ ఉన్న క్రికెట్. అందుకనే ఐపీఎల్ ప్రపంచంలోనే కష్టమైన టీ20 లీగ్‌గా పేరొందింది' అని గంభీర్ వెల్లడించాడు. అంతేకాదు కోల్‌కతా నైట్ రైడర్స్‌కు మంచి ఫ్యాన్ బేస్ ఉందని, ఐపీఎల్ అరంభంలో కోల్‌కతా అద్భుత ప్రదర్శన చేసిందిన గంభీర్ వెల్లడించాడు.



కోల్‌కతా జట్టు చిల్లర పనులతో వార్తల్లో నిలవదని, మైదానంలో తమ ఆటతోనే అభిమానుల మనసు గెలుస్తుందని చెప్పాడు. గంభీర్ సారథ్యంలో కోల్‌కతా 2012, 2014లో చాంపియన్‌గా నిలిచింది.

# 'గామి' ప్రమోషన్స్.. శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న విశ్వక్ సేన్



టాలీవుడ్ యువ నటుడు విశ్వక్ సేన్ హీరోగా నటిస్తోన్న తాజా చిత్రం 'గామి'. చాందిని చౌదరి కథానాయిక నటిస్తున్న ఈ సినిమాకు విద్యాధర్ కాగిత దర్శకత్వం వహిస్తున్నాడు. క్రౌడ్ ఫండింగ్‌లో భాగంగా చేసిన ఈ సినిమాకు కార్తీక్ శబరీష్ నిర్మాత. మార్చి 08న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో మేకర్స్ ప్రమోషన్స్ వేగం పెంచారు. ఇప్పటికే గామి నుంచి టీజర్‌తో పాటు ట్రైలర్ విడుదల చేయగా.. హాలీవుడ్ రేంజ్ విజువల్స్‌తో ఆకట్టు కుంటుంది. ఇదిలావుంటే ప్రమోషన్స్‌లో భాగంగా నటుడు విశ్వక్ సేన్ శ్రీశైల మహాక్షేత్రంలోని భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివారులను నేడు దర్శించుకున్నారు. సోమవారం ఉదయం ఆలయం వద్దకు చేరుకున్న విశ్వక్ సేన్‌కు ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ఆ తర్వాత స్వామి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు విశ్వక్. అనంతరం వేదపండితులు ఆశీర్వచనం చేయగా.. ఆలయ అధికారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఇక 'గామి' సినిమా నుంచి 'శివమ్' అనే పాటను ఈరోజు సాయంత్రం 4:05 గంటలకు విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ తెలిపింది.

# 22 ఏళ్ళ తర్వాత కలుసుకున్న 'మన్మథుడు' జోడి



టాలీవుడ్ హీరో అక్కినేని నాగార్జున సినిమాలలో లవ్,కామెడీ ఫన్ ఎంటర్‌టైనర్ అంటే ముందు గుర్తొచ్చేది మన్మథుడు చిత్రం. త్రివిక్రమ్ మాటలు కే.విజయభాస్కర్ దర్శకత్వంలో 2002 డిసెంబర్ 20న వచ్చిన ఈ చిత్రం మంచి విజయాన్ని నమోదు చేసుకుంది. సోనాలి బింద్రే, అన్షు సగ్గర్ ఈ సినిమాలో హీరోయిన్‌లుగా నటించారు.అయితే ఈ చిత్రం ద్వారా తెలుగు పరిచయమైంది హీరోయిన్ అన్షు సగ్గర్. మహి అనే పాత్రలో అమాయకంగా కనిపిస్తూనే క్యూట్ లుక్స్ తో ఆకట్టుకుంది. కనిపించేది కాసేపే అయినా కథ మొత్తం ఈ అమ్మడి పాత్ర చుట్టూనే తిరుగుతుంది.ఈ మూవీ తర్వాత అన్షు. ప్రభాస్ నటించిన 'రాఘవేంద్ర' మూవీలో కూడా హీరోయిన్ గా నటించింది. అయితే వరుసగా రెండు సినిమాల్లో సెకండ్ హీరోయిన్ క్యారెక్టర్ రావడం, ఆ హీరోయిన్ చనిపోవడం వంటివి ఉండడంతో సినిమాలను వదిలేసి ఇంగ్లండ్‌లో సెటిల్ అయ్యింది.ఇదిలావుంటే తాజాగా ఈ భామ నాగార్జునను కలుసుకుంది. ఈ సందర్భంగా నాగార్జునపై స్పెషల్ పోస్ట్ పెట్టింది. "రెండు దశాబ్దాల క్రితం మన్మథుడు సినిమాలో నాగార్జున సర్‌తో నటించాను. మళ్లీ ఇన్నేండ్ల తర్వాత ఆయన్ని కలవడం చాలా ఆనందంగా ఉంది, ఆయనలోని మంచితనం, ఉదరత్వం ఇంకా ఇనుమడించాయి. కొన్ని జ్ఞాపకాలు కాలాన్ని మరిపిస్తాయి." అంటూ అన్షు రాసుకోచ్చింది.

## కమెడియన్ సత్యకు బర్త్‌డే విషెస్ తెలిపిన 'మిస్టర్ బచ్చన్' టీమ్




టాలీవుడ్ స్టార్ కథానాయకుడు రవితేజ, దర్శకుడు హరీశ్ శంకర్ కాంబోలో వస్తున్న తాజా చిత్రం 'మిస్టర్ బచ్చన్'. 'నామ్ తో సునా హెూగా' అనేది ఈ సినిమా ట్యాగ్‌లైన్. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే లాంఛ్ చేసిన టైటిల్ పోస్టర్‌లో రవితేజ తన ఫేవరేట్ లెజెండరీ యాక్టర్ అమితాబ్ పోజ్‌లో కనిపిస్తూ మూవీ లవర్స్‌ను ఇంప్రెస్ చేస్తున్నాడు.ఈ సినిమాలో టాలీవుడ్ కమెడియన్ సత్య కీలక పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే. అయితే నేడు సత్య పుట్టినరోజు సత్యకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ.. మూవీ టీమ్ ఒక స్పెషల్ పోస్టర్ ని విడుదల చేసింది. ఈ చిత్రానికి మిక్కీ జే మేయర్ సంగీతం అందిస్తున్నాడు.

# చిరంజీవి విశ్వంభరలో మరో ఇద్దరు భామలు..!



టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి కాంపౌండ్ నుంచి సోషియా ఫాంటసీ ప్రాజెక్ట్ వస్తుందని తెలిసిందే. బింబిసార ఫేం మల్లిడి వశిష్ఠ దర్శకత్వంలో విశ్వంభర టైటిల్‌తో తెరకెక్కుతోంది. ఈ సినిమాలో ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో ఎవరెవరు కనిపించబోతున్నారని తెలుసుకునేందుకు ఎక్జయిటింగ్‌గా ఎదురుచూస్తున్నారు అభిమానులు. ఈ నేపథ్యంలో ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ ఒకటి నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఈ మూవీలో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోందని తెలిసిందే.మరో ఇద్దరు భామలు కూడా ఈ ప్రాజెక్టులో భాగం అయ్యారన్న వార్త ఇప్పుడు ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. ఈషా చావ్లా, హుషారు ఫేం రమ్య ఇతర ప్రధానపాత్రల్లో నటిస్తున్నారు. చిరంజీవితో కలిసి దిగిన ఫొటో షేర్ చేస్తూ.. తన సంతోషాన్ని అందరితో షేర్ చేసుకుంది. ఇప్పటికే విడుదల చేసిన టైటిల్ లుక్, కాన్సెప్ట్ వీడియో సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ చిత్రాన్ని 2025 జనవరి 10న గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు మేకర్స్ అప్‌డేట్ కూడా అందించారు. పురాణాలు ధీకొట్టినప్పుడు లెజెండ్స్ ఉద్భవిస్తారు.. అనే క్యాప్షన్ పోస్టర్‌లో కనిపిస్తుండగా.. చిరు స్టైలిష్ వాక్‌తో కొత్త ప్రపంచంలోకి వెళ్తున్నట్టుగా ఉన్న లుక్ సినిమాపై అంచనాలు పెంచేస్తుంది. విశ్వంభర టైటిల్ లుక్ మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచింది.యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి ఆర్ఆర్ఆర్ ఫేం లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి బ్యాక్ గ్రౌండ్ స్కోర్, సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమాలో ఆరు పాటలుంటాయని ఎంఎం కీరవాణి ఇప్పటికే క్లారిటీ ఇచ్చారు. విశ్వంభర కాన్సెప్ట్ వీడియో లాంఛ్ చేసిన కొన్ని గంటల్లోనే నెట్టింట 5 మిలియన్లకుపైగా డిజిటల్ వ్యూస్ నంబర్ వన్ స్థానంలో ట్రెండింగ్‌లో కూడా నిలిచింది.

# తిరుమల వెంకన్నను దర్శించుకున్న స్టార్ నటి సమంత



కలియుగ దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని ప్రముఖ నటి సమంత దర్శించుకున్నారు. సోమవారం ఉదయం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో శ్రీవారి సేవలో పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం ఆలయం వద్దకు చేరుకున్న నటికి తితిదే అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదాశీర్వచనం చేసి.. స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయం బయట సమంతను చూసిన అభిమానులు ఫొటోలు, సెల్ఫీల కోసం ఎగబడ్డారు.సమంత తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని కూడా దర్శించుకున్నారు. అమ్మవారి పుష్పాంజలి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఇక అమ్మవారి దర్శనం అనంతరం సమంతకు పండితులు వేద ఆశీర్వాదం అందించారు. ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## రూమర్లవాళ్లంతా నిశ్శబ్దం అయిపోయారు..

ఊళ్లో పెళ్లి జరుగుతుంటే అవేవో హడావిడి పడ్డాయట.. సోషల్ మీడియా పుణ్యమా అని చాలామంది ఇలాగే తయారయ్యారు. రంధ్రాన్వేషణే వీరి జీవన విధానం. ఇటీవల ఇన్‌స్టాలోకి అడుగుపెట్టిన నయనతార.. తన భర్త విఘ్నేష్ శివన్‌ను అనుకోకుండా అన్‌ఫాలో చేసింది. దీంతో ఖాళీగా ఉన్న కొందరు నెటిటజన్స్‌కి పని దొరికింది. నెట్టింట రకరకాల రూమర్లు మొదలుపెట్టారు. కొన్ని మీడియా సంస్థలైతే నయన్ దంపతులు విడిపోతున్నారంటూ ఏకంగా కథనాలే ప్రసారం చేశాయి.దీంతో నయనతార అభిమానులు గందరగోళానికి గురయ్యారు.



రిపోర్టర్లు కావలెను
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
69 TV తెలుగు
తెలుగు లో రాయగల సమర్ధత ,
సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు
తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న
తెలంగాణ వీణ తెలుగు దినపత్రిక
మీకు సరైన వేదిక
అన్నీ జిల్లాలు , మండలాలు, నియోజకవర్గాల పరిధిలో
పని చేసేందుకు అవకాశం కలిపిస్తోంది.
వివరాల కొరకు సంప్రదించవల్సిన ఫోన్ నెంబర్ లు
email: telanganaveenaofficial@gmail.com
Website: https://telanganaveena.com/
91 90525 22626
91 98485 99616

Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written